


ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | గురువారం 15-10-2026 | సంపుటి - 31 | సంచిక - 143 | రూ : 4 | పేజీలు: 8



ఎన్నిసార్లు చెప్పినా

మీరు మారరా!

- వవిద్యుత్తు అంతరాయాలపై సీఎం ఆగ్రహం
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీలను సస్పెండ్ చేస్తా

2లో

దగా చేసిన యూనిక్

- చిట్ ఫండ్స్, అధిక లాభాల పేరుతో వేలాది మందికి టోకరా
- దేశవ్యాప్తంగా సుమారు 10 వేల మంది బాధితులు
- తెలంగాణలో వందల కోట్ల రూపాయల మోసం
- వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్పూర్తి : యూనిక్ మర్చంటైల్ ఇండియా లిమిటెడ్, యూనిక్ ఎస్ఎంసీఎస్ సంస్థల పేరుతో చిట్ ఫండ్స్, పెట్టుబడి పథకాల తరువాయి 2లో

దగా చేసిన యూనిక్

* దగా చేసిన యూనిక్*
* చిట్ ఫండ్స్, అధిక లాభాల పేరుతో వేలాది మందికి టోకరా
* దేశవ్యాప్తంగా సుమారు 10 వేల మంది బాధితులు
* తెలంగాణలో వందల కోట్ల రూపాయల మోసం
* వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : యూనిక్ మర్చంటైల్ ఇండియా లిమిటెడ్, యూనిక్ ఎస్ఎంసీఎస్ సంస్థల పేరుతో చిట్ ఫండ్స్, పెట్టుబడి పథకాల ద్వారా అధిక లాభాలు వస్తాయని ప్రజలను నమ్మించి భారీగా డబ్బులు సేకరించి మోసాలకు పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వందల కోట్ల రూపాయల మోసం జరిగినట్లు, దేశవ్యాప్తంగా సుమారు 10 వేల మంది బాధితులు ఉన్నట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు.

మోసం చేసిన తీరు

నిందితులు యూనిక్ సంస్థల పేరుతో వివిధ పెట్టుబడి పథకాలను ప్రవేశపెట్టి, ఏజెంట్ల ద్వారా ప్రజలను ఆకర్షించినట్లు విచారణలో వెల్లడైంది. వార్షిక చెల్లింపులు, నెలవారీ కిస్తీలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు తదితర పథకాల ద్వారా డబ్బులు సేకరించారు. పెట్టుబడి పెట్టిన మొత్తానికి అదనపు ప్రయోజనాలు కలిపి తిరిగి చెల్లిస్తామని, అవసరమైతే మంచి ప్రాంతాల్లో ప్లాట్లు కేటాయిస్తామని నమ్మించారు. గడువు పూర్తయినప్పటికీ పెట్టుబడి మొత్తాలు, మెచ్యూరిటీ డబ్బులు తిరిగి చెల్లించకుండా కాలయాపన చేయడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై ఆదిలాబాద్ వన్‌టౌన్, టూటౌన్, మావల, ఆదిలాబాద్ రూరల్, తలమడుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. ప్రాథమిక విచారణ ప్రకారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ సంస్థలకు సంబంధించి 14 కేసులు నమోదైనట్లు గుర్తించారు. మెదక్, నిజామాబాద్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లోనూ కేసులు నమోదైనట్లు సమాచారం ఉందని, ఈ వివరాలపై సంబంధిత రికార్డులను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఆస్తుల కొనుగోలుకు మోసం చేసిన సొమ్ము వినియోగం

ప్రజల నుంచి సేకరించిన డబ్బులతో నిందితుడు వివిధ ప్రాంతాల్లో హోటళ్లు, భూములు, ప్లాట్లు కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. బెంగళూరు, పశ్చిమ బెంగాల్, జైపూర్, మహారాష్ట్ర తదితర ప్రాంతాల్లో హోటళ్లు కొనుగోలు చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో భూములు, ప్లాట్లు కొనుగోలు చేసినట్లు, ముఖ్యంగా మియాపూర్ ప్రాంతంలో సుమారు 400 ప్లాట్లు కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. అలాగే బీబీనగర్‌లోని ఎయిమ్స్ పరిసర ప్రాంతాల్లో సుమారు 200 ఎకరాల భూములు కొనుగోలు చేసినట్లు సమాచారం ఉందని పోలీసులు తెలిపారు. ఈ ఆస్తుల కొనుగోలుకు ఉపయోగించిన నిధుల మూలాలు, ఆర్థిక లావాదేవీలపై దర్యాప్తు కొనసాగుతోంది. ఆదిలాబాద్ జిల్లా పరిధిలో సుమారు 2,000 మంది సభ్యులతో రూ.7 కోట్ల నుంచి రూ.8 కోట్ల వరకు లావాదేవీలు జరిగినట్లు నిందితుడి విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు. జిల్లాలో బాధితులు కోల్పోయిన మొత్తం, ఇతర ఆర్థిక వివరాలను మరింతగా పరిశీలిస్తున్నారు.

ప్రధాన నిందితుడి అరెస్ట్

తలమడుగు పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులో విశ్వసనీయ సమాచారం మేరకు అక్టోబర్ 13వ తేదీ రాత్రి ఆదిలాబాద్ కలెక్టరేట్ చౌక్ వద్ద ప్రధాన నిందితుడు రాజ్ కుమార్ రాయ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం తలమడుగు పోలీస్ స్టేషన్‌కు తరలించి చట్టప్రకారం అరెస్ట్ చేశారు. కాగా మరో నిందితుడు కేసులో ఎ2గా ఉన్న చంద్రశేఖర్ (యూనిక్ ఎస్ఎంసీఎస్ సంస్థ జోనల్ మేనేజర్, హైదరాబాద్.) పరారీలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు.

గతంలోనూ మోసాలకు పాల్పడినట్లు సమాచారం*

నిందితుడు గతంలో మెడికల్ కంపెనీ ఏర్పాటు పేరుతో, హోటళ్లలో ఉద్యోగాలు ఇప్పిస్తామని, విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి మోసాలకు పాల్పడినట్లు సమాచారం ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారాలకు సంబంధించిన ఫిర్యాదులు, కేసులు, ఇతర వివరాలను పరిశీలిస్తూ నిందితుడి గత కార్యకలాపాలపైనా దర్యాప్తు చేస్తున్నారు.

బాధితులు ముందుకు రావాలి

యూనిక్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టి మోసపోయిన బాధితులు ఎవరూ భయపడకుండా సంబంధిత పోలీస్ స్టేషన్లను సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచించారు. బాధితులు తమ వద్ద ఉన్న పెట్టుబడి రశీదులు, బ్యాంకు లావాదేవీల వివరాలు, ఒప్పంద పత్రాలు, ఇతర ఆధారాలను పోలీసులకు అందించాలని తెలిపారు. ఆకర్షణీయమైన పథకాలు, అధిక లాభాల హామీలను నమ్మి పెట్టుబడులు పెట్టే ముందు సంస్థ విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించాలని ప్రజలకు సూచించారు. ఈ కేసులో బాధితుల వివరాలను సేకరించడంతో పాటు, నిందితులతో సంబంధం ఉన్న ఇతర వ్యక్తుల పాత్రపైనా దర్యాప్తు కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, రూరల్ సీఐ రహీం పాషా, తలమడుగు ఎస్ఐ డి. రాధిక, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో రాష్ట్రపతి ముర్ము

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము బుధవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్న వేళ ఆమె అమ్మవారి సన్నిధికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటన కోసం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కమలేశ్ పాశ్వాన్, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత, ఎంపీ వల్లభనేని బాలశౌరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఇంద్రకీలాద్రికి చేరుకున్న రాష్ట్రపతికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర హోంమంత్రి అనిత, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో షీనా నాయక్ ఆమెను ఆలయంలోకి ఆహ్వానించారు. గర్భాలయంలో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం, వేద పండితులు రాష్ట్రపతికి వేదాశీర్వచనాలు అందించారు. ఆలయ అధికారులు ఆమెకు పట్టువస్త్రాలు, అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులను రాష్ట్రపతి ఆప్యాయంగా పలకరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ ఆమె ముందుకు సాగారు.

ఎన్నిసార్లు చెప్పినా మీరు మారరా!

హైదరాబాద్: ఎల్‌నినో నేపథ్యంలో వ్యవసాయ సీజన్‌కు వచ్చే 20 రోజులు అత్యంత కీలకమని, రాష్ట్రంలో పంటలు ఎండిపోకుండా రేయింబవళ్లు విద్యుత్తు సరఫరా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సరఫరాలో అంతరాయాలను సహించేది లేదని, పంటలు చేతికొచ్చే వరకు విద్యుత్తు కోతలు ఉండరాదని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం చేస్తే ఐఏఎస్‌లను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఎల్‌నినో..కొవిడ్ లాంటి విపత్తు అని, దీనిని ఎదుర్కొనేందుకు జూన్ వరకు పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావం, విద్యుత్తు, తాగునీటి సరఫరాపై ఎంసీహెచ్‌ఆర్డీలోని బోధిభవన్‌లో బుధవారం సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

విద్యుత్తు అధికారులపై ఆగ్రహం

ఈ సందర్భంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు అంతరాయాలపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ''విద్యుత్తు సరఫరా సాఫీగా జరిగేలా చూడాలని ఎన్నిసార్లు చెప్పినా పరిస్థితిలో ఎందుకు మార్పు రావడం లేదు? రాబోయే రోజుల్లో విద్యుత్తు కొరత ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ ఉత్పత్తిని పెంచేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? నైనీ, మహానది నుంచి బొగ్గు సరఫరాకు లింకేజీ ఏర్పాట్లు చేసినా యాదాద్రి విద్యుత్తు ప్లాంట్‌లో పూర్తి సామర్థ్యం మేరకు ఉత్పత్తి ఎందుకు జరగడం లేదు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సింది నేను. పంటలను కాపాడేందుకు అవసరమైన విద్యుత్తు సరఫరా చేయాలని ఎన్నిసార్లు చెప్పినా పరిస్థితి మారలేదు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలను సహించేది లేదు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోను'' అని సీఎం అధికారులను హెచ్చరించారు. వైఫల్యాలపై విద్యుత్తు శాఖ స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీ.. సంబంధిత విభాగపు ఐఏఎస్‌లను సస్పెండ్ చేస్తానన్నారు. విద్యుత్తు అంతరాయాలకు రోజుకో కారణం చెప్పొద్దన్నారు. అప్రమత్తం కావాలి: ''ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై శాఖలు అప్రమత్తం కావాలి. ఈ పరిస్థితి ఎప్పటివరకు ఉంటుందో ఎవరికీ తెలియదు. ఇప్పుడు సమస్యగా కనిపిస్తోంది. ముమ్ముందు సంక్షోభంగా మారుతుంది. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలో ఎల్‌నినో ప్రభావాన్ని లోతుగా అంచనా వేయాలి. సమస్యలను అధిగమించేందుకు పరిష్కార మార్గాలను గుర్తించి వెంటనే చర్యలు చేపట్టాలి. మళ్లీ వానలు వచ్చే వరకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టాలి. తాగునీరు, పశుగ్రాసానికి ఇబ్బందులు రాకుండా చర్యలుతీసుకోవాలి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో నిర్మాణ రంగంతో పాటు ఇతర అవసరాలకు మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించేలా చర్యలు చేపట్టాలి'' అని సీఎం ఆదేశించారు

ప్రతి మండలానికి ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు

''ఎల్‌నినో ప్రభావాన్ని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు ప్రతి మండలానికి గ్రూప్ 1, గ్రూప్ 2 స్థాయి అధికారులను నియమించాలి. ఆయా మండలాల్లో వర్షాభావ పరిస్థితులు, విద్యుత్తు, తాగునీటి సరఫరా, పంటలు, పశుగ్రాసం వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించే బాధ్యతలను వారికి అప్పగించాలి. మండలాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కి నివేదించాలి.

ప్రజలకు అవగాహన కల్పించాలి

గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని వర్గాల ప్రజలకు ఎల్‌నినో విపత్తు తీవ్రతను చెప్పాలి. గ్రామసభలు, కళాజాతలతో అవగాహన కల్పించాలి. దీని ప్రభావం, రాబోయే సంక్షోభ పరిస్థితులను చెప్పాలి. నీరు, విద్యుత్తు పొదుపుతో పాటు తీసుకోవాల్సిన చర్యలను వివరించాలి'' అని సీఎం సూచించారు. సమావేశానికి ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎల్‌నినోపై కార్యాచరణకు సంబంధించి చర్చించేందుకు గురువారం మంత్రులందరితో సమావేశమవ్వాలని సీఎం నిర్ణయించినట్లు తెలిసింది.

భారత్‌తో సంబంధాలు
మళ్లీ గాడిన పడుతున్నాయి

ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత తీవ్రంగా దెబ్బతిన్న భారత్‌కెనడా ద్వైపాక్షిక సంబంధాలు ఇప్పుడు మళ్లీ గాడిన పడుతున్నాయని, క్రమంగా బలపడుతున్నాయని కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ అన్నారు. ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, ఇరు దేశాల మధ్య సంబంధాలలో చోటుచేసుకుంటున్న ఈ మార్పును ఆమె ఒక "ఆహ్వానించదగ్గ పరిణామం"గా అభివర్ణించారు. వాణిజ్యం, పర్యాటకం, విద్య వంటి రంగాల్లో ఇరు దేశాల ప్రజల మధ్య సంబంధాలు చాలా లోతుగా, బలంగా ఉన్నాయని ఆనంద్ తెలిపారు. రాబోయే దశాబ్దంలో అమెరికాయేతర దేశాలతో వాణిజ్యాన్ని రెట్టింపు చేసుకోవాలని కెనడా లక్ష్యంగా పెట్టుకుందని, ఈ నేపథ్యంలో 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచంలో ఆరవ అతిపెద్ద శక్తిగా ఉన్న భారత్ తమకు ఎంతో ముఖ్యమని ఆమె నొక్కిచెప్పారు. నిజ్జర్ హత్య ఉదంతంపై మాట్లాడుతూ.. కెనడా గడ్డపై ఒక కెనడా పౌరుడి హత్యకు సంబంధించిన కేసులో న్యాయపరమైన విచారణ కొనసాగుతోందని ఆమె స్పష్టం చేశారు. చట్టబద్ధ పాలన, దేశీయ భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భారత ప్రభుత్వంతో చర్చల్లో గణనీయమైన పురోగతి సాధించామని, ఇందులో భాగంగానే 'బిష్ణోయ్ గ్యాంగ్'ను ఉగ్రవాద సంస్థగా గుర్తించామని వెల్లడించారు. కెనడాలో నిరసనల సందర్భంగా ఖలిస్థాన్ అనుకూల నినాదాలు, ఇందిరా గాంధీ హత్యను ప్రస్తావించడం వంటి ఘటనలపై అడిగిన ప్రశ్నకు.. కెనడాలో భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రజా భద్రతకు మధ్య సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని బదులిచ్చారు. ఈ అంశాన్ని దేశ ప్రజా భద్రత, న్యాయశాఖ మంత్రులు పర్యవేక్షిస్తున్నారని, తన దృష్టి అంతా విదేశీ సంబంధాలపైనే ఉందని ఆమె వివరించారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ, భారత ప్రధాని నరేంద్ర మోదీతో తన సంబంధానికి ఎంతో విలువ ఇస్తారని అనితా ఆనంద్ చెప్పారు. ఈ ఏడాది డిసెంబర్‌లో కెనడా పర్యటనకు రానున్న ప్రధాని మోదీకి స్వాగతం పలికేందుకు తాము ఎదురుచూస్తున్నామని ఆమె వెల్లడించారు. ఇప్పటికే ఇరు దేశాల రాయబార కార్యాలయాలను బలోపేతం చేశామని, ఇరు దేశాల నేతలు క్రమం తప్పకుండా సమావేశమవుతూ సంబంధాలను మెరుగుపరుస్తున్నారని గుర్తుచేశారు.

రైళ్లు ఆపలేదు: సుప్రీంకు ఢిల్లీ మెట్రో వెల్లడి

ప్రతిపక్షాలు, కాక్రోచ్ జనతా పార్టీ పిలుపునిచ్చిన నిరసనల నేపథ్యంలో అక్టోబర్ 10న రైళ్ల సేవలను రద్దు చేయలేదని, ఎలాంటి సేవల్లో ఎలాంటి కోత విధించలేదని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ (డీఎంఆర్‌సీ) స్పష్టం చేసింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా కొన్ని మెట్రో స్టేషన్లను మూసివేసినప్పటికీ, మెట్రో కార్యకలాపాల పరిమాణంలో ఎలాంటి తగ్గింపు లేదని సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో వివరించింది. ఎన్జీటీకి లభించిన ఈ రిపై కాపీ ప్రకారం, అక్టోబర్ 10న స్టాండర్డ్ శనివారం షెడ్యూల్ ప్రకారమే 271 రైళ్లను సేవల్లోకి ప్రవేశపెట్టామని డీఎంఆర్‌సీ తెలిపింది. నెట్‌వర్క్ అంతటా పూర్తిస్థాయిలో 4,157 ట్రిప్పులు నడిపామని పేర్కొంది. మొత్తం 303 స్టేషన్లకు గాను, కేవలం 57 స్టేషన్లలో మాత్రమే ప్రయాణికుల ప్రవేశ, నిష్క్రమణలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు వివరించింది. అంటే, 85 శాతం నెట్‌వర్క్ యథావిధిగా పనిచేసిందని స్పష్టం చేసింది. పరిమిత స్టేషన్లలోనే ఆంక్షలు విధించామని, ప్రయాణికుల అసౌకర్యాన్ని తగ్గించేందుకు మూసివేసిన స్టేషన్ల సమీపంలో ఇతర స్టేషన్లు తెరిచే ఉన్నాయని డీఎంఆర్‌సీ చైర్‌పర్సన్ దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. 45 ఇంటర్‌ఛేంజ్ స్టేషన్లలో 14 స్టేషన్లలో సేవలు నిరంతరాయంగా కొనసాగాయని తెలిపారు. కోర్టు జోక్యం తర్వాత ప్రభావిత స్టేషన్ల సంఖ్యను పునఃసమీక్షించి తగ్గించినట్లు కూడా పేర్కొన్నారు. అక్టోబర్ 10న కేవలం 32 లక్షల మంది మాత్రమే మెట్రోలో ప్రయాణించారని, సాధారణంగా ప్రభుత్వ సెలవుదినమైన రెండో శనివారం నాడు ప్రయాణికుల సంఖ్య దాదాపు 58 లక్షలుగా ఉంటుందని డీఎంఆర్‌సీ తెలిపింది. నిరసనల కారణంగానే చాలా మంది ప్రయాణాలు మానుకున్నారని, అందుకే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా తగ్గిందని అభిప్రాయపడింది.

పాక్ సహా 31 దేశాల పైలట్లపై 'ఎయిర్ ఫ్రాన్స్' నిషేధం

ఇజ్రాయెల్‌కు వెళ్లే తమ విమానాల్లో పనిచేసే సిబ్బంది విషయంలో ప్రభుత్వం విధించిన కొత్త నిబంధనలను పాటించనున్నట్లు ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఫ్రాన్స్ ధృవీకరించింది. ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు లేని పాకిస్థాన్ సహా 31 దేశాలకు చెందిన పైలట్లు, క్యాబిన్ సిబ్బందిని తమ దేశంలోకి అనుమతించబోమని ఇజ్రాయెల్ స్పష్టం చేసింది. ఈ మేరకు ఎయిర్ ఫ్రాన్స్ తన సిబ్బందికి సమాచారం అందించింది.

ఇటీవల ఫ్లైదుబాయ్ విమానంలో చోటుచేసుకున్న భద్రతా సంఘటనే ఈ కఠిన నిబంధనలకు దారితీసింది. సెప్టెంబర్ 30న దుబాయ్ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానాన్ని ఒమన్‌కు చెందిన సహ పైలట్ హైజాక్ చేసేందుకు యత్నించిన విషయం తెలిసిందే. బెన్ గురియన్ విమానాశ్రయాన్ని ఢీకొట్టేందుకు ప్లాన్ చేశాడని, ఈ క్రమంలో భారత కెప్టెన్‌పై దాడి చేశాడని తెలిసింది.

ఈ ఘటన జరిగిన మరుసటి రోజే ఇజ్రాయెల్ రవాణా మంత్రిత్వ శాఖ విదేశీ విమానయాన సంస్థలకు ఓ ఆదేశం జారీ చేసింది. పాకిస్థాన్, ఇరాన్, సౌదీ అరేబియా, అల్జీరియా, ట్యూనీషియా, ఒమన్ వంటి 31 ముస్లిం మెజారిటీ దేశాల జాతీయత లేదా ద్వంద్వ పౌరసత్వం ఉన్న సిబ్బందిని ఇజ్రాయెల్‌కు వచ్చే విమానాల్లో నియమించవద్దని స్పష్టం చేసింది. ఈ నిబంధనలను పాటించకపోతే సంస్థతో పాటు ఉద్యోగులు కూడా చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎయిర్ ఫ్రాన్స్ తన అంతర్గత మెమోలో పేర్కొన్నట్లు సమాచారం. అయితే, ఎయిర్ ఫ్రాన్స్ నిర్ణయం ఫ్రాన్స్‌లో న్యాయపరమైన చిక్కులకు దారితీసే అవకాశం ఉంది. జాతీయత లేదా మతం ఆధారంగా వివక్ష చూపడాన్ని ఫ్రెంచ్ ఉపాధి చట్టాలు నిషేధిస్తున్నాయి. ఇది ఆ దేశ చట్టాలకు విరుద్ధమని న్యాయ నిపుణులు అంచనా వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు దేశ భద్రత దృష్ట్యా తన గగనతలాన్ని నియంత్రించుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉన్నప్పటికీ, ఈ నిబంధనలను అమలు చేయడం వల్ల విమానయాన సంస్థలు తమ సొంత దేశాల్లో న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఈ నిబంధనల వల్ల విమానయాన సంస్థల సిబ్బంది షెడ్యూలింగ్‌పై ఎలాంటి ప్రభావం పడుతుందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు.

ఎన్నికల ముందు ఇరాన్‌పై దాడి?..
ట్రంప్, నెతన్యాహు మధ్య రహస్య చర్చలు!

అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసే కీలక పరిణామం ఒకటి తెరపైకి వచ్చింది. అమెరికా, ఇజ్రాయెల్ దేశాల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇరాన్‌పై కొత్తగా సైనిక చర్య చేపట్టే అంశంపై ఇరు దేశాల నేతలు చర్చించినట్లు విశ్వసనీయ వర్గాల కథనాలు వెల్లడిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు మధ్యగత వారం ఈ కీలక సంభాషణలు జరిగినట్లు పలువురు అధికారులు తెలిపారు. ఈ పరిణామం మధ్యప్రాచ్యంలో మరో సారి యుద్ధ మేఘాలను కమ్ముకునేలా చేస్తోంది. ఇజ్రాయెల్ నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఇరాన్ తన అణు కార్యక్రమానికి సంబంధించిన కొన్ని భాగాలను పునరుద్ధరించే ప్రయత్నాల్లో ఉందని నెతన్యాహు, ట్రంప్‌కు వివరించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా 'పికాక్స్ మౌంటెన్' వంటి ప్రదేశాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సైనిక చర్యను పునఃప్రారంభించేందుకు నెతన్యాహు తీవ్ర ఆసక్తి చూపారని, దీనిపై ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని ట్రంప్ ఆయనకు చెప్పినట్లు ఒక అమెరికా అధికారి పేర్కొన్నారు. అయితే, ట్రంప్ దీనిపై ఎటువంటి కచ్చితమైన హామీ ఇవ్వలేదని సమాచారం. మొదట ఈ ఆలోచనకు ట్రంప్ సానుకూలంగా ఉన్నప్పటికీ, తన సలహాదారులతో సంప్రదించిన తర్వాత వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

భారత్‌పై ఐఎస్ఐ 'డిజిటల్ జిహాద్'.. నిరసనలే లక్ష్యంగా 5వేల ఫేక్ అకౌంట్లతో కుట్ర!

భారత్‌పై పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్ఐ 'డిజిటల్ జిహాద్'ను తీవ్రతరం చేసింది. దేశంలో జరుగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) నిరసనలను ఆసరాగా చేసుకుని, హింసను ప్రేరేపించేందుకు భారీ కుట్రకు తెరలేపింది. గత రెండు వారాల్లోనే సుమారు 5,000కు పైగా నకిలీ సోషల్ మీడియా ఖాతాలను సృష్టించి, భారత భద్రతా బలగాలు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విష ప్రచారాన్ని ఉధృతం చేసినట్లు భారత నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ ఫేక్ ఖాతాల ప్రధాన లక్ష్యం నిరసనల్లో పాల్గొంటున్న యువతను రెచ్చగొట్టడమేనని 'ఇంటెలిజెన్స్ బ్యూరో' (ఐబీ) అధికారి ఒకరు తెలిపారు

ఆర్యవైశ్య సంఘ భవనంలో ఘనంగా చండీహోమం పూజలు



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి, జగద్గిరిగుట్ట లోని ఆర్యవైశ్య సంఘ భవనంలో దేవి శరన్నవరాత్రిఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం నాలుగవ రోజు మహాచండి అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సభ్యులు చండీహోమం పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు పార్మి ప్రకాష్ గుప్తా,తేరాల శ్రీనివాస్ గుప్తాలు మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రతిరోజు వివిధ అలంకరణలతో ఎంతో నియమనిష్టలతో విశిష్ట పూజలు జరిపిస్తున్నామని తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో జగద్గిరిగుట్ట ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.భవాని స్వాములకు తొమ్మిది రోజులపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి దొంతుల అన్నయ్య గుప్తా, సలహాదారులు యెర్రం గౌరయ్య గుప్తా,సంఘ సేవకులు బాదం శంకర్ గుప్తా, గోలి రాజయ్య,యువజన విభాగం నాయకులు పబ్బా నరేష్ గుప్తా,లింగా వేణుగోపాల్,పి.శ్రీధర్,రమాకాంత్ మహిళా విభాగం నాయకురాళ్లు డి.జయశ్రీ,డి.మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ నూతన కమిటీ ప్రకటన



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లాలో కాంగ్రెస్ సేవాదళ్‌ను బలోపేతం చేసే లక్ష్యం తో నూతన కమిటీని ప్రకటించారు. తె లంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు జాయ మల్లేష్ నేతృత్వంలో ఈ నియా మకాలు చేపట్టారు. రాష్ట్ర అధ్యక్షులు బుధవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఎం.పీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,మామిడాల యశస్విని, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతా ప్ రెడ్డి సూచనల మేరకు నియామకా లు చేపట్టారు. జిల్లా వైస్ ప్రెసిడెంట్లు, జ నరల్ సెక్రటరీలు, సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు,ట్రెజరర్, సోషల్ మీడియా ఇ న్‌చార్జిల తోపాటు జనగామ, స్టేషన్ ఘ న్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాలు, మండలాలు, బ్లాక్‌లు ,పట్టణాలకు అధ్యక్షులను నియమించారు.నూతనం గా నియమితులైన నాయకులు కాంగ్రె స్ పార్టీ సిద్ధాంతాలు,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తోపా టు గ్రామస్థాయి వరకు సేవాదళ్ ను బ లోపేతం చేయాలని పార్టీ నాయకులు సూచించారు. నూతన కమిటీ సభ్యుల కు జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున అభినం దనలు, శుభాకాంక్షలు తెలిపారు.

అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం:పాల్వంచ పట్టణంలో గల అనుబోస్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కళాశాల చైర్మన్ డాక్టర్ టి.భరత్ కృష్ణ , సెక్రెటరీ డాక్టర్ ఏ .అవని బతుకమ్మలకు ప్రత్యేక పూజలు చేశారు . సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ సందర్భంగా కళాశాల ప్రాంగణం రంగురంగుల పూలతో కళకళలాడింది.విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి, వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినిలు విద్యు తో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ వాటిని భావితరాలకు అందించాలని వారు అన్నారు. విద్యార్థినిలు బతుకమ్మ పాటలు పాడుతూ, సంప్రదాయ నృత్యాలు చేస్తూ సందడి చేశారు.అనంతరం వివిధ డిపార్ట్మెంట్స్ వారు తయారు చేసిన ఉత్తమ బతుకమ్మలకు బహుమతులను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ ఎన్ వి సుబ్బారావు ,ప్రిన్సిపల్ డాక్టర్ బి. రవి , వివిధ డిపార్ట్మెంట్ హెచ్వోడీలు పాల్గొన్నారు.

పీఎం జె జె బి వై భీమా చెక్కు అందజేత



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి. గరిడేపల్లి గ్రామానికి చెందిన పోతనబోయిన పిచ్చయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. గరిడేపల్లి కెనరా బ్యాంకులో పీఎం జె జె బి వై 436 ఇన్సూరెన్స్ పాలసీని తన పేరు మీద కట్టుకోవడం వలన, నామిని అయిన పోతనబోయిన శాంత కి గరిడేపల్లి కెనరా బ్యాంక్ మేనేజర్ సాయి కిరణ్ అసిస్టెంట్ మేనేజర్ నాగేశ్వర్ కెనరా బ్యాంక్ సిబ్బంది మరియు హుజూర్నగర్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు గోపి, శ్రవణ్ కుమార్, రాంబాబు చేతుల మీదుగా నామిని అయిన పోతనబోయిన శాంత కి రెండు లక్షల రూపాయల బీమా చెక్కును అందజేయడం జరిగింది.పోతనబోయిన శాంత మాట్లాడుతూ మా భర్త ఇన్సూరెన్స్ కట్టుకోవడం వల్ల నాకు రెండు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందింది. ఆ రెండు లక్షల రూపాయలు నా పాప పేరు మీద ఫిక్స్ చేయాలని నేను నిర్ణయించుకున్నాను. మీరు కూడా ప్రతి ఒక్కరు కూడా బ్యాంకులో అకౌంట్ ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ పాలసీని ఉపయోగించవలసిందిగా కోరుతున్నాను అని ఆమె మాటల్లో తెలియజేశారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి :జాతీయ సైబర్ జాగృతి మాసోత్సవంలో భాగంగా బుధవారం ఆదిలాబాద్ జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం (డీటీసీ) లో పోలీసు కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు నిర్వహిస్తున్న ఉచిత ప్రాథమిక పరీక్ష శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని, సుమారు 350 మంది విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను వివిధ రకాలుగా మోసం చేస్తున్నారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండటంతో పాటు, అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి నిరుద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసే వ్యక్తులను నమ్మవద్దని తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ, ఏటీఎం పిన్ వంటి వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించవద్దని స్పష్టం చేశారు. అపరిచితులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని,



తెలియని యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దని సూచించారు. పోలీసులు, సీబీఐ, కస్టమ్స్ లేదా ఇతర ప్రభుత్వ అధికారులమని ఫోన్ చేసి, మీపై కేసులు నమోదయ్యాయని లేదా మీ పేరుతో అక్రమ లావాదేవీలు జరిగాయని భయపెట్టి వీడియో కాల్స్ ద్వారా డబ్బులు డిమాండ్ చేసే మోసగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సైబర్ నేరానికి గురైనప్పుడు ఆలస్యం చేయకుండా వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. అలాగే www.cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మోసానికి సంబంధించిన ఫోన్ నంబర్లు, మెసేజ్‌లు, లావాదేవీల వివరాలు, స్క్రీన్‌షాట్‌లు వంటి ఆధారాలను భద్రపరచుకోవాలని సూచించారు. సకాలంలో ఫిర్యాదు చేయడం ద్వారా డబ్బును నిలిపివేసే లేదా తిరిగి పొందే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఉచిత పోలీసు శిక్షణ పొందుతున్న అభ్యర్థులను ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, కానిస్టేబుల్, ఎస్సై ప్రాథమిక పరీక్షల్లో ప్రతి ఒక్కరూ ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించేలా క్రమశిక్షణతో చదవాలని సూచించారు. పోలీసు ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడే వారి పట్ల పోలీసు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేసే వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా ఎస్పీ సూచించారు. పోలీసు నియామకాలు పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరుగుతాయని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఎవరైనా డబ్బులు డిమాండ్ చేసినా, మోసాలకు పాల్పడుతున్నట్లు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ బి. సునీల్ కుమార్, రూరల్ ఎస్సై వి. విష్ణువర్ధన్, సైబర్ ఏఎస్ఐ సురేందర్, సిబ్బంది ఏసుదాస్, శివ, ఆహద్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ సమరభేరి!

*** లక్ష ఓట్లు తొలగించారంటూ గాంధీ పార్కు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ నిరసన ర్యాలీ**

మల్కాజిగిరి, ప్రజాస్ఫూర్తి:మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన గళం వినిపించారు. నియోజకవర్గ పరిధిలో లక్ష ఓట్లు తొలగించారంటూ ఆరోపిస్తూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉండేలా చూడాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.మల్కాజిగిరిలోని గాంధీ పార్కు నుంచి ఆనంద్‌బాగ్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు. పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియకు వ్యతిరేకంగా



నినాదాలు చేశారు. ఓటర్ల హక్కులను పరిరక్షించాలని, ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్నట్లు ఆరోపిస్తున్న తొలగింపులపై సమగ్రంగా పరిశీలన జరపాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో లక్ష మంది ఓటర్ల పేర్లు తొలగించారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఓట్లు తొలగించబడినట్లు చెబుతున్న లక్ష మంది ప్రజల నుంచి ప్రభుత్వానికి సంబంధించిన ఎలాంటి పన్నులు వసూలు చేయకూడదని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ నిరసన ర్యాలీలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి లక్ష్మీకాంత్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థులకు వైద్య ఆరోగ్య శాఖలో ఇంటర్న్‌షిప్

లింగాల ఘణపురం/జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని లింగాల ఘనపురం మండల కేంద్రంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థుల కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పది రో జులపాటు ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ జి. సునీత, ఒకేషనల్ ఉపాధ్యాయురాలు వై.కృష్ణవేణి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు క్షేత్రస్థాయిలో వైద్య సేవలపై అనుభవాన్ని పొందడంతో పా



టు ప్రాథమిక వైద్య పరిజ్ఞానాన్ని పెం పొందించుకుంటారని పేర్కొన్నారు.ఇం దులో భాగంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఉదయ్ కుమార్ విద్యార్థులకు ఆరో గ్యం, పరిశుభ్రత, ఓపీ నమోదు విధా నం, వ్యాధుల నిర్ధారణ, రక్త పరీక్షలు, రోగుల సంరక్షణ, సెలైన్ ఎక్కించే విధా నాలపై అవగాహన కల్పించారు. వైద్య రంగంలో ప్రాథమిక అంశాలను ప్రత్య క్షంగా తెలుసుకునేందుకు ఈ ఇంటర్న్ షిప్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగ పడుతుందని నిర్వాహకులు తెలిపారు.

గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*** జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : బుధవారం తలమడుగు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మికంగా పరిశీలించారు.మొదటగా పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలను పరిశీలించి ఎస్సై డి రాధిక కు పలు సూచనలు చేశారు. అదేవిధంగా సిబ్బందితో మాట్లాడుతూ సిబ్బంది ప్రతిరోజూ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. ప్రతి ఒక్క సిబ్బందికి గ్రామాలను కేటాయించి విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను మరింత పటిష్టంగా నిర్వహించాలి. గ్రామాల లో జరుగుతున్నప్రతి ఒక్క సమాచారం తెలుసుకునే విధంగా సమాచార వ్యవస్థను పెంపొందించుకోవాలి. గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పర్యవేక్షించాలి.గ్రామాలలో విపిఓ పాత్ర కీలకంగా వ్యవహరించబడుతుందని, ప్రతి ఒక్కరు ప్రజలతో మంచి సత్సంబంధాలను ఏర్పరచుకోవాలని సూచించారు. అదేవిధంగా మండల పరిధిలో ఎలాంటి బెదిరింపులకు,



దౌర్జన్యానికి ఆస్కారం లేకుండా రౌడీ షీట్లను ప్రతి నెల తనిఖీ చేస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నందు రిసెప్షన్స్ట్ పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుల పట్ల సక్రమంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా సిబ్బందిని కేటాయించి పరిష్కరించాలని సూచించారు. ప్రతిరోజు ప్రమాదాల నివారణకు సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు. ముఖ్యంగా మారుమూల గ్రామాలలో గంజాయి పండించడం వ్యాపారం, చేయడం, సేవించడం, లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు.గంజాయి పై సమాచారం అందించిన సిబ్బందికి ప్రజలకు నగదు రీవార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలని సూచించారు. రికార్డుల ను పూర్తిచేసే కోర్టు నందు చార్జిషీట్ దాఖలు చేసి బాధితులకు న్యాయం చేయ విధంగా చూడాలన్నారు. ఈ ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ రహీం పాషా, ఎస్ఐ డి రాధిక, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మిక గర్జనకు బీఆర్ఎస్ శ్రేణుల భారీ తరలింపు

భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): గోదావరిఖనిలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన బుధ వారం నిర్వహించిన సింగరేణి కార్మిక గర్జనకు భూపాలపల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో టిబీజీకేఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువత సహా సుమారు 500 మంది



గోదావరిఖనికి బయలుదేరారు. సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వారి హక్కులను పరిరక్షించాలని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా చేపట్టిన ఈ గర్జనకు భూపాలపల్లి నుంచి పెద్దఎత్తున తరలివెళ్లడం బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపింది.

భక్తిశ్రద్ధలతో దేవి శరన్నవరాత్రి పూజలు



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:కొత్తగూడెంలోని మధురబస్తీ రామ్ మెస్ సమీపంలో కిరణ్ కోరి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. గత 20 ఏళ్లుగా ప్రతి ఏడాది ఇక్కడ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు కిరణ్ కోరి తెలిపారు.ఉత్సవాల్లో భాగంగా దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.దుర్గమ్మ మాలలు ధరించిన యువతీ యువకులు ప్రతిరోజూ పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎర్ర జగదీష్, జగన్, శివ, జయరాజు, ఎర్ర హేమ, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో 15, 16 తేదీల్లో సింగరేణి క్రీడా పోటీలు



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కంపెనీ స్థాయి లాన్ టెన్నిస్, బాస్కెట్‌బాల్ టోర్నమెంట్లు ఈ నెల 15, 16 తేదీల్లో భూపాలపల్లి ఏరియాలో నిర్వహించనున్నారు. ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించనున్నారు.సింగరేణి ఉద్యోగుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించడం, ఉద్యోగుల మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఏరియా అధికార ప్రతినిధి, పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్ తెలిపారు. సంస్థలోని వివిధ ఏరియాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. టోర్నమెంట్ల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బతుకమ్మ ఆడుతూ ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల నిరసన



భూపాలపల్లి,(ప్రజా స్ఫూర్తి):జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఎన్‌హెచ్‌ఎం జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం రెండో రోజుకు చేరింది. జిల్లాలోని ప్రాథమిక, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారు.వ్యాక్సినేషన్ దినం సందర్భంగా పలు ఆరోగ్య కేంద్రాల్లో టీకాల కార్యక్రమాలను నిర్వహించకుండా నిరసన తెలిపారు. మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ వినూత్నంగా తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఏళ్లుగా ప్రజారోగ్య సేవల్లో కీలక పాత్ర పోషిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి న్యాయం చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బడితల రమేష్, కార్యదర్శి మధుబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, ఉపాధ్యక్షుడు డాక్టర్ రఘురాం, కోశాధికారి శ్రీను, కోఆర్డినేటర్ ప్రవీణ్, డాక్టర్ జగదీశ్, సలహాదారులు ప్రభాకర్, శ్రీనివాస్, సోషల్ మీడియా ఇన్‌చార్జి రాజుతో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సంక్షేమానికి చారిత్రాత్మక నిర్ణయాలు

*** కార్మికులకు 34 శాతం లాభాల వాటా..**
ఎమ్మెల్యే గండ్ర హర్షం



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు చారిత్రాత్మకమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో కార్మికుల సంక్షేమ నిర్ణయాలపై నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు.కార్మికులకు 34 శాతం లాభాల వాటా, సొంతింటి కల సాకారం, కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 ఆర్థిక ప్రయోజనం, పెండింగ్ డిపెండెంట్ ఉద్యోగాల నియామక పత్రాలను 15 రోజుల్లో అందజేత, మారుపేర్ల సమస్యకు శాశ్వత పరిష్కారం వంటి నిర్ణయాలు ఎంతో ప్రయోజనకరమన్నారు. ఆదాయపన్ను సమస్యల పరిష్కారం, స్థానిక ఏరియా ఆసుపత్రుల్లో వైద్య పరీక్షలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల అభివృద్ధితో కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని పేర్కొన్నారు.కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ నిర్ణయాలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సింగరేణి కార్మిక సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



మేడ్చల్,(ప్రజాస్ఫూర్తి):మేడ్చల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జి. అరుంధతి ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.విద్యార్థినులు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, పాటలు పాడుతూ వేడుకలు జరుపుకున్నారు. బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అరుంధతి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, ప్రకృతి ప్రేమకు ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటిని భవిష్యత్ తరాలకు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీ సమస్య చెప్పండి.. పరిష్కారానికి బాటలు వేయండి

: ఆర్టీసీ డీఎం ఎం. ఉషా
*** నేడు ఆర్టీసీ 'డయల్ యువర్ డీఎం'.**

జనగామ,ప్రజాస్ఫూర్తి: జనగామ ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యలు, సూచనలు స్వీకరించేందుకు నేటి ఉదయం 11 గం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 'డయల్ యువర్ డీ ఎం' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ ఉషా ఒక ప్రకటన ద్వా రా తెలిపారు. ప్రయాణికులు తమ సమస్యలు, సూచనలను 7981951562 ఫోన్ నంబర్‌కు కాల్ చేసి తెలియజేయాలని సూచించారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎస్‌జిఎఫ్ రెజ్లింగ్‌లో ఉమ్మడి జిల్లాకు తొమ్మిది పతకాలు



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 బాల, బాలికలరెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకకు చెందిన బాల, బాలికలు అత్యంత ప్రతిభ కనబరిచి 9 పతకాలు సాధించారు అండర్ 14 విభాగంలో బాల, బాలికలకు వివిధ కేటగిరీలలో జరిగిన పోటీలలో ఉమ్మడి జిల్లా క్రీడాకారులు తలపడి అత్యంత ప్రతిభ కనబరచి పతకాలు సాధించడం ద్వారా రాష్ట్రస్థాయిలో జిల్లా ఖ్యాతిని చాటారు. బాలుర విభాగంలో సున్నిత్ జట్, అభిరామ్ సిల్వర్ మెడల్స్, అఖిల్, నిహార్, హేమచంద్ర బ్రాంజ్ మెడల్స్, బాలికల విభాగంలో ఎస్.కె హనీఫా, ప్రసన్న, ప్రవీణ లక్ష్మీ ప్రసన్న సిల్వర్ మెడల్స్, మానస బ్రాంజ్ మెడల్ సాధించారు. జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ పర్యవేక్షణలో ఎస్.వినయ్, వై.జంపన్న కోచ్‌లుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల డివైయస్ఓలు, డీఈవోలు, పాఠశాలల క్రీడా కార్యదర్శులు, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, పిడీలు, పిఈటిలు పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ

ప్రజాస్ఫూర్తి ,జన్నారం:జన్నారం,పొనకల్ పంచాయతీ పరిధిలోని గాంధీనగర్‌లో బుధవారం పిసిఆర్ (పూర్ణచందర్‌రావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పీ సీ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ ఆడపడుచులు బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సుమారు 200 చీరలను పీ సీ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పీసీఆర్ ఫౌండేషన్ సభ్యులు,నోముల రాజ్ కుమార్,కానగంటి దేవయ్య, యాదగిరి కృష్ణారావు, సకినాల భూమేష్ , దుర్గం తిరుపతి, పైస్ క్లబ్ అధ్యక్షులు గాజుల లింగన్న గౌడ్ మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

కన్నెగంటి వెంకటయ్య కు ప్రతిష్టాత్మక

*** దాశరథీ_సినారె గజల్ కవి పురస్కారం ప్రదానం**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా:తెలుగు సాహిత్య ప్రక్రియలో విశిష్టమైన గజల్ ప్రక్రియ లో రచనా ,గాన కళలో చేసిన సేవలకు గుర్తింపుగా ప్రముఖ సాహితీవేత్త ,గాయకుడు, ప్రధానోపాధ్యాయుడు కన్నెగంటి వెంకటయ్యకు ప్రతిష్టాత్మకమైన "దాశరథీ_ సినారె గజల్ కవి పురస్కారం" లభించింది.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గజల్ గాయకుడు "మాస్ట్రో" డా.గజల్ శ్రీనివాస్ 50 వసంతాల సంగీత ఉత్సవం, 40 వసంతాల తెలుగు గజల్ గాన వేడుకలు, అరవై వసంతాల తెలుగు గజల్‌కు నీరాజనం మహోత్సవం బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా పరిషత్ రోడ్డులోని భారతీయ విద్యా భవన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను గజల్ చారిటబుల్ ట్రస్ట్ (ఆంధ్రప్రదేశ్), భారతీయ విద్యా భవన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సభా వేదిక పై కన్నెగంటి వెంకటయ్యకు, డాక్టర్ గజల్ శ్రీనివాస్, విల్సన్ శరత్ చంద్ర చేతుల మీదుగా శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రం, విశిష్ట పురస్కార జ్ఞాపికను అందజేశారు. తెలుగు గజల్ వైభవాన్ని నలుదిశలా చాటిచెప్పే దిశగా ఆయన చేసిన సాహిత్య కృషిని ఈ సందర్భంగా ప్రముఖులు కొనియాడారు.తెలుగు గజల్ దిగ్గజాలు కి. శే సి. నారాయణరెడ్డి (సినారె), దాశరథి వంటి మహనీయుల స్ఫూర్తితో సాగుతున్న తన సాహితీ ప్రయాణం లో ఈ పురస్కారం తెలుగు గజల్ రచన పట్ల బాధ్యతను మరింతగా పెంచిందనీ కన్నెగంటి వెంకటయ్య తెలిపారు. ఈ గౌరవాన్ని అందించిన డా.గజల్ శ్రీనివాస్ కి, గజల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు, ధన్యవాదాలు తెలిపారు.

సృష్టి శక్తికి ప్రతీక కూస్మాండ దేవి

*** బాసరలో 4వరోజు నవరాత్రి పూజలు**



ప్రజాస్ఫూర్తి, భైంసా: దక్షిణ భారత దేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానంలో శారదీయ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం నాల్గవ రోజు అమ్మవారు కూష్మాండా దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు.నవరాత్రుల్లో అమ్మవారి నాల్గవ స్వరూపమైన కూష్మాండా దేవిని సృష్టిశక్తికి ప్రతీకగా భక్తులు ఆరాధిస్తారు. సమస్త విశ్వం చీకటితో ఆవరించి ఉన్న సమయంలో తన చిరునవ్వుతో విశ్వానికి వెలుగును ప్రసాదించిన దేవిగా పురాణాలు వర్ణిస్తాయి. సూర్యునికి తేజస్సును అందించే శక్తిగా అమ్మవారిని కొలుస్తారు.ఎనిమిది చేతులతో విరాజిల్లే కూష్మాండా దేవిని అష్టభుజాదేవి అని కూడా పిలుస్తారు. అమ్మవారి చేతుల్లో చక్రం, ఖడ్గం, గద, పాశం, ధనుస్సు, బాణాలు, అమృత కలశం తదితర ఆయుధాలు, వస్తువులు ఉంటాయని సంప్రదాయ వర్ణనలు పేర్కొంటాయి. సింహం అమ్మవారి వాహనంగా ప్రసిద్ధి చెందింది. నవరాత్రుల నాల్గవ రోజు అమ్మవారికి అల్లం గారెలను నైవేద్యంగా సమర్పించే సంప్రదాయం ఉంది. కూష్మాండా దేవి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖశాంతులు, ఆయు రారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని భక్తులు ప్రార్థిస్తున్నారు.

వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు




కూకట్‌పల్లి, ప్రజాస్ఫూర్తి: కూకట్‌పల్లిలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా, నయనమనోహరంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని సంప్రదాయ నృత్యాలు, దాండియా ప్రదర్శనలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా. కొరదల నరేష్ విద్యార్థులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బతుకమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయంగా మారాలని ఆకాంక్షించారు.కళాశాల డైరెక్టర్ కొరదల లావణ్య విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కళాశాల ప్రిన్సిపాల్ బి.ఎస్. రాజేష్, మేనేజర్ రాజేశ్వరరావు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది సమన్వయంతో వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడమే ఇటువంటి కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని వారు పేర్కొన్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో సందడి చేస్తూ దాండియా, జానపద నృత్యాలను ప్రదర్శించారు.ఆటపాటలు, ఉత్సాహభరితమైన కార్యక్రమాలతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. సంప్రదాయాల పరిరక్షణ, సాంస్కృతిక ఐక్యతను చాటిచెప్పిన ఈ బతుకమ్మ వేడుకలు విద్యార్థుల్లో ఆనందోత్సాహాలను నింపాయి.

అవంతి గ్రూప్ ఆఫ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



అబ్దుల్లాపూర్ మెట్, ప్రజాస్ఫూర్తి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ బతుకమ్మ వేడుకలను అవంతి గ్రూప్ ఆఫ్ కళాశాలలో బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ఎం శ్రీనివాస్ రావు, హెచ్ఆర్ డైరక్టర్ జయప్రద ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించే విధంగా బతుకమ్మ వేడుకలను జరుపుకోవడం సంతోషకరమన్నారు. సాంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, భక్తి గీతాలను ఆలపిస్తూ వేడుకలను జరుపుకోవడం ఆనమయితి అన్నారు. బతుకమ్మ వేడుకలు ఐక్యతకు సాంస్కృతిక సమన్వయానికి ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయాలను పరిరక్షించడంతోపాటు విద్యాప్రగతిలోరాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్ డా. శేష తల్ప సాయి, డా. ఉమాపతి రెడ్డి, డా. రాజ్‌కమల్, ప్రొఫెసర్ అప్పారావు, క్యాంపస్ ఇంచార్జి బోసుబాబు, ఏవోపిచ్చిరెడ్డి, పిఆర్ఒ శ్రీనివాస్ నాయుడు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కొందుర్గులో ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ ప్రారంభం



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్ :కొందుర్గు మండల కేంద్రంలో నూతనంగా రఘునాథ్ గౌడ్ నిర్మించిన ఎస్ ఆర్ కన్వెన్షన్ , బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగాఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ..కొందుర్గు మండల కేంద్రంలో పట్టణ స్థాయికి తగ్గట్టుగా అధునాతన వసతులతో ఈ కన్వెన్షన్ హాల్‌ను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని అన్నారు.ఈ ప్రాంత ప్రజలు తమ కుటుంబ,సామాజిక శుభకార్యాలు నిర్వహించుకోవడానికి ఇది ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. హాల్ నిర్వాహకులకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామకృష్ణ కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్, మహదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, విశ్వనాథ్ పూర్ సర్పంచ్ శ్రీలత రాములు,మాజీ సర్పంచులు జనార్దన్ గౌడ్,గోపాల్ నాయక్,కొందుర్గు ఉపసర్పంచ్ చంద్రశేఖర్,ఉత్తరస్ పల్లి ఉపసర్పంచ్ అలీం భాయ్,నాయకులు వసూరి,విజయ్,నవీన్, నవాజ్ రెడ్డి,వెంకటేష్,అనంత రాములు,లింగం,లక్ష్మణ్,శ్రీకాంత్,నర్సిములు ,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

*** 40 మంది రక్తదానం.. ప్రాణదాతలను అభినందించిన అధికారులు**



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోసీడబ్ల్యూఎస్‌జీఎం,మెయిన్ వర్క్షాప్ అధికారుల సహకారంతో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ శిబిరం మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 40 మంది రక్తదానం చేశారు.ఈ శిబిరానికి ముఖ్య అతిథులుగా సీడబ్ల్యూఎస్ జీఎం కె. మోహన్, సింగరేణి ఆసుపత్రి ఏసీఎంవో డాక్టర్ ఉషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్తదానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రక్తదానం చేసిన వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శేషగిరి,మెయిన్ వర్క్‌షాప్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ పితాంబరం, ఎస్ఈ ఏవీ రావు, డీవైఎస్ఈ నరేష్, జేఈ భాస్కర్, కోదండ రాము, కుమార్, సత్యనారాయణ, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ ఎం.దినేష్,ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ రమేష్, వేమనచారి, ఆనంద్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ దుర్గ, హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్ ప్రతినిధులు కమలాకర్, జబ్బు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన మెయిన్ వర్క్‌షాప్ అధికారులు, ఉద్యోగులు, డీఎల్ఆర్ సిబ్బంది, అప్రెంటిస్‌లు, ప్రభుత్వ సిబ్బందికి హనుమాన్ జిమ్ బ్లడ్ ఫౌండేషన్, రామవరం తరపున నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

బాల వికాస సంస్థ లక్ష్యం శుద్ధమైన మంచినీరు అందించడమే

*** బాలవికాస వాటర్ ప్లాంట్ల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి:బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమైక్య జోనల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలవికాస వాటర్ ప్లాంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుమారు 1,600 వాటర్ ప్లాంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఈ సమావేశంలో 150 గ్రామాల వాటర్ ప్లాంట్ల కమిటీ సభ్యులు పాల్గొన్నట్లు తెలిపారు బాలవికాస సంస్థ గురించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన మంచినీటిని అందించడమే బాలవికాస సంస్థ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా వాటర్ ప్లాంట్ల ద్వారా అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందన్నారు.ప్రజల భాగస్వామ్యంతో బాలవికాస సంస్థ మరింత విస్తృతంగా సేవలను అందించేందుకు కృషి చేస్తుందని కేడం లింగమూర్తి తెలిపారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండేలా సంస్థ తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తుందని అన్నారు. ఈ సమావేశంలోజోనల్ డైరెక్టర్ రామలింగారెడ్డి లక్ష్మీనారాయణ సిద్ధిరాములు ఐలేని మల్లికార్జున్ రెడ్డి బాలవికాస సంస్థ మేనేజర్ మధుసూదన్ ,డైరెక్టర్లు , సంస్థ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పాపిరెడ్డిగూడ దుర్గామాత మండపంలో ఘనంగా కుంకుమార్చన



రజాస్ఫూర్తి,షాద్నగర్:పాపిరెడ్డిగూడ గ్రామంలో సర్పంచ్ శశిరేఖ యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత కుంకుమార్చన పూజా కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని,గ్రామంలో శాంతి, ఐకమత్యం, అభివృద్ధి వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. సర్పంచ్ శశిరేఖ యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో స్థానిక భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత తదితరులు పాల్గొని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

: కలెక్టర్ అంకిత్



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు గురు, శుక్రవారాల్లో జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ శిబిరాల సందర్భంగా సంబంధిత బూత్ స్థాయి అధికారులు తమ తమ పోలింగ్ స్టేషన్లలో ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ ఓటు వివరాలు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు నమోదు కానివారు ఫారం-6 ద్వారా కొత్త ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ యువకులు కూడా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ సమీపంలోని పోలింగ్ స్టేషన్‌లో నిర్వహించే ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అంకిత్ కోరారు.

అడిగింది గజ్జెలు దొరికింది అండ



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి: కేసముద్రం మున్సిపాలిటీ 16వ డివిజన్ చైతన్యనగర్ కాలనీలో మహిళల ఉపాధికి అండగా నిలిచే కార్యక్రమం జరిగింది.ఉపాధి కోసం కోలాటం ఆడతామని,ఒకే రంగు దుస్తులతో పాటు కాళ్ల గజ్జెలు కావాలని గ్రూప్ లీడర్ కొమ్ము ఎల్లమ్మ ఆధ్వర్యంలో 25 మంది మహిళలు కోరగా,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ వెంటనే స్పందించారు. రూ.25,000 వెచ్చించి 25 జతల కోలాటం గజ్జెలను పంపిణీ చేశారు, అంతకుముందు కోలాటం చీరలను కూడా అందించారు.చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ.. “మహిళలు ఉపాధి కోసం ముందుకు రావడం గర్వకారణం, వారి కళను, ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు నా వంతు సహాయం ఎప్పుడూ ఉంటుంది” అని అన్నారు. కొమ్ము ఎల్లమ్మ మాట్లాడుతూ,రెండు దశాబ్దాలుగా తమ కాలనీలో ఎవరికి కష్టం వచ్చినా బిడ్డలా అండగా ఉంటున్నారని,తమ జాతిని కుటుంబంలా చూసే సమ్మన్నకు రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైతన్యనగర్ కాలనీ మహిళలు,స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

రేపు, ఎల్లుండి పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు

*** షాద్‌నగర్ ఆర్డీఓ ఎన్ఆర్ సరిత**



ప్రజాస్ఫూర్తి, షాద్నగర్:అర్హులైన పౌరులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఈ నెల 15, 16 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు షాద్‌నగర్ రెవెన్యూ డివిజన్ ఎన్నికల నమోదు అధికారి, ఎన్ఆర్ సరిత తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నిర్వహించే ఈ శిబిరాల్లో ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన పౌరులు, ముఖ్యంగా తొలిసారి ఓటు హక్కు పొందనున్న యువతీ యువకులు తమ పేర్ల నమోదుకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వారు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటరు నమోదుకు ఫారం 6 సమర్పించాలని సూచించారు. ఈ నెల 15, 16 తేదీల్లో సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు), బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు) అందుబాటులో ఉండి నమోదు ప్రక్రియకు సహకరిస్తారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని షాద్‌నగర్ ఆర్డీవో విజ్ఞప్తి చేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి



ప్రజాస్ఫూర్తి, భైంసా:నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రానికి చెందిన వినాయక్ దేశ్ పాండే మాతృమూర్తి,ఇటీవల అనారోగ్య కారణంతో స్వర్గస్తులైనారు విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి బుధవారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ శాసనసభ్యులు వెంట స్థానిక సర్పంచ్ వెంకటేష్‌గౌడ్,ఉప సర్పంచ్ సయ్యద్ అలీ, మాజీ ఉపసర్పంచ్ ఫసి,మాజీ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ రాజన్న,మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి,మాజీ జడ్పిటిసి బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షాహినాజ్, నరేష్ రావు,కృష్ణ, తదితరులు ఉన్నారు.

మున్నేరు వాగు తీరంలో చీకట్లు తొలగించాలి

మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:మహబూబాబాద్ మున్సిపాలిటీ 15, 16 వార్డుల్లోని మున్నేరు వాగు బతుకమ్మ ఘాటు వద్ద లైటింగ్, కరెంట్ ఏర్పాటు చేయాలని సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో టౌన్ విద్యుత్ ఏఈకి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి బానోత్ సీతారాం నాయక్ మాట్లాడుతూ,గత ఏడాది భారీ వర్షాలు, వరదలతో ఎన్ హెచ్ 365 రోడ్డు తెగిపోయి విద్యుత్ పోల్స్ విరిగిపోయాయని, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ చొరవతో రోడ్డు పునర్నిర్మాణం, బతుకమ్మ ఘాటు కోసం నాలుగు కోట్లు మంజూరయ్యాయని అన్నారు, బతుకమ్మ పండుగ చివరి రోజు వేలాది మంది ఆడపడుచులు వస్తారని, అందుకే రెండు కరెంట్ పోల్స్, టౌన్ కరెంట్ ట్రాన్స్ ఫార్మర్, లైటింగ్ సిస్టమ్ ను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ కార్యదర్శి రావుల రాజు, 15వ వార్డు కౌన్సిలర్ బానోత్ బాబు, పసలాది మధు, బొమ్మరి నగేష్, ఎలమకంటి వెంకన్న, విశ్వనాథం, జనగామ శ్రీను, మండవరాజు శ్రీను, గోదావరి భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

విబిజి రామ్ జీ పథకం కింద అర్హులందరికీ ఉపాధి కల్పించాలి

*** జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**



ప్రజాస్ఫూర్తి,భైంసా:గ్రామీణ ప్రాంతాల్లో వివిజి రామ్ జీ పథకం అమలు, అర్హులకు ఉపాధి కల్పన, నీటి సంరక్షణ పనులు చేపట్టే అంశాలపై జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వివిజి రామ్ జీ జాబ్ కార్డులు కలిగిఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకుగానూ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు, క్షేత్ర సహాయకులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం చేత వ్యవసాయం, తదితర అంశాల్లో ఉపాధి అవకాశాలు తగ్గే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరికీ వివిజి రామ్ జీ కింద 125 రోజుల పని కల్పించాలన్నారు. నీటి సంరక్షణ పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీనిద్వారా పేదలకు ఉపాధి కల్పించడమే కాకుండా, భూగర్భ జలాల సంరక్షణకు తోడ్పడినవారమవుతామని తెలిపారు.ఈ సమావేశంలో ఇన్ చార్జ్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాథోడ్ రమేశ్, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఓ శ్రీనివాస్, ఎంపీడీవోలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కన్నెగంటి వెంకటయ్య కు ప్రతిష్టాత్మక

*** దాశరథీ_ సినారె గజల్ కవి పురస్కారం ప్రదానం**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం జిల్లా:తెలుగు సాహిత్య ప్రక్రియలో విశిష్టమైన గజల్ ప్రక్రియ లో రచనా ,గాన కళలో చేసిన సేవలకు గుర్తింపుగా ప్రముఖ సాహితీవేత్త , గాయకుడు, ప్రధానోపాధ్యాయుడు కన్నెగంటి వెంకటయ్యకు ప్రతిష్టాత్మకమైన “ దాశరథీ_ సినారె గజల్ కవి పురస్కారం” లభించింది.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గజల్ గాయకుడు “మాస్ట్రో” డా. గజల్ శ్రీనివాస్ 50 వసంతాల సంగీత ఉత్సవం, 40 వసంతాల తెలుగు గజల్ గాన వేడుకలు, అరవై వసంతాల తెలుగు గజల్‌కు నీరాజనం మహోత్సవం బుధవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా పరిషత్ రోడ్డులోని భారతీయ విద్యా భవన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలను గజల్ చారిటబుల్ ట్రస్ట్ (ఆంధ్రప్రదేశ్), భారతీయ విద్యా భవన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సభా వేదిక పై కన్నెగంటి వెంకటయ్యకు,డాక్టర్ గజల్ శ్రీనివాస్,విల్సన్ శరత్ చంద్ర చేతుల మీదుగా శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రం, విశిష్ట పురస్కార జ్ఞాపికను అందజేశారు. తెలుగు గజల్ వైభవాన్ని నలుదిశలా చాటిచెప్పే దిశగా ఆయన చేసిన సాహిత్య కృషిని ఈ సందర్భంగా ప్రముఖులు కొనియాడారు.తెలుగు గజల్ దిగ్గజాలు కి.శే.సి.నారాయణరెడ్డి (సినారె), దాశరథి వంటి మహనీయుల స్ఫూర్తితో సాగుతున్న తన సాహితీ ప్రయాణం లో ఈ పురస్కారం తెలుగు గజల్ రచన పట్ల బాధ్యతను మరింతగా పెంచిందనీ కన్నెగంటి వెంకటయ్య తెలిపారు. ఈ గౌరవాన్ని అందించిన డా. గజల్ శ్రీనివాస్ కి, గజల్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు, ధన్యవాదాలు తెలిపారు.

అప్పు తిరిగి చెల్లించే విషయంలో వివాదం తలెత్తి వ్యక్తి హత్య

– నిందితుడి అరెస్ట్: డీఎస్పీ వి. రవీంద్ర రెడ్డి



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలోని కరకగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో అప్పు లావాదేవీలకు సంబంధించిన వివాదం నేపథ్యంలో ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసి, న్యాయస్థానం ముందు హాజరుపరిచారు. బుధవారం కరకగూడెం పోలీస్‌స్టేషన్‌లో మణుగూరు డీఎస్పీ వి. రవీంద్ర రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. కలువల నాగారం గ్రామానికి చెందిన బాధావత్ విజయ తన కుమారుడు బాధావత్ రవిచంద్రను కరకగూడెం గ్రామానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ హత్య చేసినట్లు ఈ నెల 12న కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసుల దర్యాప్తులో మృతుడు రవిచంద్ర నిందితుడు ఇమ్రాన్‌కు రూ.80,000/- అప్పుగా ఇచ్చాడని, ఆ నగదు తిరిగి చెల్లించే విషయమై ఇద్దరి మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో నిందితుడు పథకం ప్రకారం ఈ నెల 11వ తేదీ రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో రవిచంద్రను మోటార్ సైకిల్‌పై తీసుకెళ్లి కలువల నాగారం గ్రామ శివారులో అతనిపై దాడి చేసి, బెల్టుతో గొంతు బిగించి హత్య చేసినట్లు వివరించారు. నిందితుడు మహమ్మద్ ఇమ్రాన్‌ను అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని, హత్యకు ఉపయోగించిన మోటార్ సైకిల్‌తోపాటు రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అనంతరం నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం న్యాయస్థానానికి తరలించి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

వెట్టిచాకిరీ నిర్మూలనకు విస్తృత అవగాహన



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): వెట్టిచాకిరీ, బానిస కార్మిక వ్యవస్థ నిర్మూలనకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా రూపొందించిన ‘స్వేచ్ఛా గమనం’ ప్రచార రథాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అప్పుల పేరుతో కార్మికులను బలవంతంగా పనిలో కొనసాగించడం అమానవీయమని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడికి స్వేచ్ఛగా పనిచేసే హక్కుతోపాటు, చేసిన పనికి సకాలంలో వేతనం పొందే హక్కు ఉందన్నారు. ‘మీ పని.. మీ జీతం.. మీ స్వేచ్ఛ’ నినాదంతో చేపట్టిన ప్రచారం ద్వారా మండలాలు, గ్రామాలతోపాటు పారిశ్రామిక, నిర్మాణ రంగాల్లోని కార్మికులకు హక్కులు, చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. యజమానుల బెదిరింపులు, ఒత్తిళ్లు ఎదురైనా, వేతనాలు చెల్లించకపోయినా, గుర్తింపు పత్రాలు, వ్యక్తిగత వస్తువులను బలవంతంగా స్వాధీనం చేసుకున్నా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితులు 08069434343 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని కోరారు. భూపాలపల్లి జిల్లాను వెట్టిచాకిరీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, పౌరసమాజ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వెట్టిచాకిరీ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కార్మిక శాఖ అధికారి వినోద, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, వ్యవసాయ అధికారి బాబురావు, ఎఫ్ఎంఎస్ఎస్ఎస్ ఎన్జీవో కోఆర్డినేటర్ ఇక్బాల్ పాషా, క్లస్టర్ కోఆర్డినేటర్లు ప్రసాద్, ప్రదీప్, రాకేష్, పునరావాస కోఆర్డినేటర్ నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:తెలంగాణ పూల పండుగ బతుకమ్మ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని సూర్యాపేట జిల్లా ఇరిగేషన్ శాఖ సీఈ నాగభూషణం, ఎస్ ఇ శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో టీ జీవోస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాలను వారు ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణకు ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ ఆవశ్యకతను భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. టీజీవోస్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఇరిగేషన్ కార్యాలయంలో ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ యాదగిరి, సత్యనారాయణ, రామ్ కిషోర్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం కార్యదర్శి భూక్య పాండు నాయక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ రమేష్, కిరణ్ కుమార్, శ్రీనివాస్, రవి కిషన్, గోవిందరాజులు, సుస్మిత, సునీత, సువర్ణరేఖ, రామకృష్ణ ,హరికృష్ణ, నవీకాంత్, మహిళా విభాగం వైస్ ప్రెసిడెంట్ ధరావత్ స్వప్న, జాయింట్ సెక్రటరీ మల్సూర్, ఈసీ మెంబర్ ఉమామహేశ్వర్, ఏఈఈలు మమత, సుస్మిత,భవాని, హారిక, శృతి, సుజాత, సంధ్య, రుబీనా, కీర్తి, భవాని, కీర్తి, మానస, సరిత, అధ్యక్షులు వెంకన్న, సీనియర్ అసిస్టెంట్వి ప్రకాష్, కృష్ణ, జయలక్ష్మి, మానస, జానకి, రజిత, బాలు,తదితరులు పాల్గొన్నారు.


జూనియర్ కళాశాల భవన నిర్మాణం చేపట్టాలని డైరక్టర్ కు ఎమ్మెల్యే వినతి



ప్రజాస్ఫూర్తి, భైంసా: హైదరాబాద్‌లోని నాంపల్లి ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ అభిలాష అభినవ్ కి ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ కలిసి వినతిపత్రం అందజేశారు. ముధోల్ నియోజకవర్గంలోని తానూర్ జూనియర్ కళాశాలకు నూతన భవనాన్ని మంజూరు చేయడంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గెస్ట్ ఫ్యాకల్టీని త్వరితగతిన నియమించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆధునిక సౌకర్యాలతో కూడిన కళాశాల భవనాన్ని మంజూరు చేసి,గెస్ట్ ఫ్యాకల్టీ నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. డైరెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ తోపాటు మాజీ ఎంపీటీసీ పట్టేపూర్ సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థల పరిశీలన

*** అదనపు కలెక్టర్ నాగేష్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: మెదక్ జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసేందుకు అవసరమైన భవనాలు, స్థలాలను గుర్తించే ప్రక్రియలో భాగంగా అదనపు కలెక్టర్ నగేష్ జిల్లా విద్యాశాఖ అధికారి రాజు విద్యాశాఖ కోఆర్డినేటర్ రాజు బుధవారం మెదక్ పట్టణంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ..మెదక్ పట్టణంలోని ధ్యాన్‌చంద్ సర్కిల్ సమీపంలో ఉన్న ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలను అధికారులు సందర్శించి, కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు సంబంధించి అందుబాటులో ఉన్న భవనాలు, స్థలాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, జిల్లాలో విద్యా అవకాశాలను మరింత విస్తరించేందుకు కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు కీలకంగా నిలుస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.మెదక్ జిల్లాకు కేంద్రీయ విద్యాలయం మంజూరు చేసే నేపథ్యంలో, పాఠశాల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను గుర్తించడం, అందుబాటులో ఉన్న మౌలిక వసతుల పై దృష్టి సారించారు. గుర్తించిన అంశాలు, స్థలాలకు సంబంధించిన వివరాలతో కూడిన నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తమన్నారు.కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు అవసరమైన స్థల గుర్తింపు, సంబంధిత వివరాల సేకరణలో భాగంగా ఈ పరిశీలన చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

స్వచ్ఛ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

*** సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె మల్లేశ్ డిమాండ్**



హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి:స్వచ్ఛ కార్మికులుగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికులు జిల్లా వ్యాప్తంగా 950 మంది స్వచ్ఛ కార్మికులు పనిచేస్తున్నారు అందులో ప్రాథమిక పాఠశాలలో 582 ప్రాథమికోన్నత పాఠశాలలో 150 మంది, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 222 మంది స్వచ్ఛ కార్మికులు జిల్లా వ్యాప్తంగా 950 మందికి పైగా పని చేస్తున్నారని 20252026 విద్యా సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి,మార్చి ఏప్రిల్ వరకు,20262027 విద్య సంవత్సరంలో జూన్,జూలై ఆగస్టు,సెప్టెంబర్ వరకు వేతనాలను పెండింగ్ లో ఉన్నాయని ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ అధికారుల పనితీరు వల్ల కార్మికులకు నెల నెలా అందించకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలంగాణ రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ ఫ్యాక్టరీ,గనుల శాఖ మంత్రి సిద్దిపేట జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు జి.వివేక్ వెంకటస్వామి, హుస్నాబాద్ శాసన సభ్యులు రాష్ట్ర రోడ్డు రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛ కార్మికుల దీర్ఘ కాలికంగా రావాల్సిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గడిపె మల్లేశ్ కోరారు.

రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక అధ్యక్షులు మేకల వీరన్న యాదవ్




హుస్నాబాద్, ప్రజాస్ఫూర్తి:రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక హుస్నాబాద్ మండల అధ్యక్షుడు మేకల వీరన్న యాదవ్ అన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగ్‌పూర్‌లో లక్షలాది మంది అనుచరులతో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన సందర్భంగా బుధవారం హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో దమ్మదీక్ష దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సమానత్వ సందేశాన్ని చాటారని వీరన్న యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి వెన్న రాజు జనజాగృతి కళాసమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర వెంకన్నగౌడ్, ఇరుగు రమేష్, యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గొర్ల ఐలేష్ యాదవ్, రైతు సేవా సమితి అధ్యక్షుడు అబ్బరవేణి రవీందర్, రాజ్యాంగ పరిరక్షణ చైతన్య వేదిక అక్కన్నపేట మండల అధ్యక్షుడు తొందూరి ఎల్లయ్య, నాంపల్లి సమ్మయ్య గాజుల చంద్రయ్య, పెట్టుగడి కనకరాజు కత్తుల సమ్మరాజు సట్ల అజయ్, పొడిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా నిలిచిన కాపు సీతాలక్ష్మి




ప్రజాస్ఫూర్తి ,కొత్తగూడెం:కొత్తగూడెం టౌన్ రామవరం ప్రాంతంలో బుధవారం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు పూర్ణను కలిశారు. అలాగే వారి తండ్రి బానోత్ సాంగు కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా వారితో మాట్లాడి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్న రామవరం ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాజాను పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. బాధితులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తోగరు రాజశేఖర్, ఖాజా భక్ష్, షరీఫ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మెదక్ నర్సింగ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా:మెదక్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాల ప్రాంగణంలో విద్యార్థినులు, అధ్యాపకులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సంప్రదాయ దుస్తులు ధరించిన విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇటువంటి వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎలిజిబిత్ అనిత, సూపర్ డిన్నెంట్ సునంద,కళాశాల అధ్యాపకులు,సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

కురవి పుణ్యక్షేత్రంలో కమలదళం ప్రత్యేక పూజలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:కురవిలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామివారిని మాజీ మంత్రి,బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యవతి రాథోడ్ దర్శించుకున్నారు, మహిళా నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రంలో మళ్లీ బి ఆర్ ఎస్ సంక్షేమ పాలన రావాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మా దేవేందర్ రెడ్డి, మాలోత్ కవిత, డీఎస్ రెడ్యానాయక్, తుల ఉమ,బిందు అంగోత్,మంత్రి శ్రీదేవి,లక్ష్మీరాజు నాయక్,తోట లాలయ్య,పిచ్చిరెడ్డి, నరసింహారావు, సాంబశివరావు, రమేష్,భోజ్యా నాయక్,నామ సైదులు,నరసయ్య, వెంకన్న గౌడ్, నరహరి గౌడ్, శ్రీను నాయక్,నెహ్రూ నాయక్,భరత్, వీరన్న నాయక్, భద్రు,శారద,కాంతి తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళా సర్పంచ్ ఇంటి ముందు శవంతో ధర్నా చేయడం దురదృష్టకరం

*** ఎస్ఐకి దళిత ప్రజా సంఘాల వినతి**



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:మండలం లోని ముల్కనూర్ గ్రామ దళిత మహిళా సర్పంచ్ సాంబారి భారతి కొమురయ్య ఇంటి ముందు జిల్లా మాలల సంఘం ఆధ్వర్యంలో శవంతో ధర్నాకు దిగడం అత్యంత దురదృష్టకరమని దళిత,ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు బుధవారం చిగురుమామిడి సబ్ ఇన్‌స్పెక్టర్ ని కలిసి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్,వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ముల్కనూర్ గ్రామ పంచాయతీలో డైలీ ఎలక్ట్రికల్ కార్మికుడిగా పనిచేస్తున్న కత్రమల రమేష్ విద్యుత్ బల్బు బిగిస్తుండగా ఫోన్ రావడంతో మాట్లాడుతూ పైనున్న హైటెన్షన్ వైర్లను గమనించకపోవడం వల్ల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురయ్యారని తెలిపారు. ఆరు రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మృతి చెందడం అత్యంత బాధాకరమని,వారి కుటుంబానికి తమ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు. అయితే ప్రమాదవశాత్తు జరిగిన ఈ ఘటనలో బాధితునికి న్యాయం చేకూరేలా గ్రామ పాలకవర్గం కూర్చొని మాట్లాడుకోవాల్సిన అంశాన్ని,కొందరు కుల కోణంలో చిత్రీకరించడం సరికాదన్నారు.దీనిని మాలమాదిగల పంచాయతీగా మారుస్తూ శవాన్ని తీసుకొచ్చి నేరుగా దళిత మహిళా సర్పంచ్ ఇంటి ముందు వేసి ధర్నా చేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.అక్కడ మాలల ఐక్యత వర్ధిల్లాలి,ఖబడ్దార్ మాలల వ్యతిరేకుల్లారా అంటూ నినాదాలు చేయడం దళితుల మధ్య వైషమ్యాలు సృష్టించడమేనని మండిపడ్డారు. మాల సంఘం రాష్ట్ర నాయకులు అని చెప్పుకునే వారు ప్రవర్తించే తీరు ఇదేనా అని వారు నిలదీశారు.గ్రామ పాలకవర్గం, కార్యదర్శి,కారోబార్ స్పందించి పరిష్కరించాల్సిన ఈ సమస్యను,కేవలం దళిత మహిళా సర్పంచ్ చేసిన అన్యాయంగా చిత్రీకరించడం వెనుక దురుద్దేశాలు ఉన్నాయన్నారు.దళితుల ఐక్యతను దెబ్బతీసేలా ఉన్న ఇలాంటి చర్యలను సామాజిక ఉద్యమకారులు,రాజకీయ నాయకులు గుర్తించాలని,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోయిని కోరయ్య ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బోయిని బాబు, బిఎస్ పి జిల్లా నాయకులు దండు వరలక్ష్మి ఎమ్మార్పీఎస్ మహిళ అధ్యక్షురాలు,చెంచల నవీన్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు,మంద శ్రీనివాస్ బోయిన్ పటేల్,నాయకులు ఖాతా మల్లయ్య,కనకం అంజిబాబు,తడిగొండ,శంకరన్న కనుక నరేష్ దొబ్బల బాబు మేకల సునీల్ తదితరులు ఉన్నారు.

హైకోర్టు ఆదేశాలతో వజ్ర రైస్ ఇండస్ట్రీస్‌లో
ధాన్యం కొనుగోళ్ళు పునఃప్రారంభం



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:స్థానిక రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం బియ్యం సరఫరా చేయాలనే లక్ష్యంతో 2021లో వజ్ర రైస్ ఇండస్ట్రీస్‌ను ప్రారంభించామని ఆ పరిశ్రమ నిర్వాహకులు వట్టే జానయ్య యాదవ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో వజ్రా రైస్ ఇండస్ట్రీస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు, నాలుగు నెలలుగా సివిల్ సప్లైస్, విజిలెన్స్, పోలీసు శాఖల ద్వారా తమపై తప్పుడు ఆరోపణలు చేస్తూ, సిబ్బందితో పాటు కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేసి కేసులు నమోదు చేశారని ఆరోపించారు. హైకోర్టు ఆదేశాలు అమలు చేయాలని అన్నారు. మిల్లును అడ్డుకోవడం లేదా సీజ్ చేయడం విషయంలో అధికారుల చర్యలను సవాలు చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించామని ప్రతినిధులు తెలిపారు. ఈ వ్యవహారంలో హైకోర్టు తదుపరి చర్యలు, పెనాల్టీలకు సంబంధించి ఆదేశాలు జారీ చేసిందని, వాటికి సంబంధించిన ప్రతులను అధికారులకు అందజేశామని వెల్లడించారు. న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా అధికారులు వ్యవహరించాలని కోరారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం వజ్ర రైస్ ఇండస్ట్రీస్‌లో తిరిగి ధాన్యం కొనుగోళ్లను వెంటనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట చాంద్ పాషా, అడ్వకేట్ రాజు, సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, రఘు మోహన్, కోటి, లింగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక పాఠశాల స్థాయిలో
విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

*** జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**



ప్రజాస్ఫూర్తి, నల్లగొండ: వెనుకబడిన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయులతో పాటు, హాస్టల్ వార్డెన్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. బుధవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో విద్యాశాఖ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు చదవడం, రాయడం, సంఖ్యా పరమైన అభ్యసన సామర్థ్యాల మెరుగుదలకు జిల్లాలో తక్కువ పురోగతి ఉన్న 100 పాఠశాలలను గుర్తించి నెల రోజుల్లో ఆ పాఠశాలల్లో కనీసం 70 శాతం లక్ష్యాలు సాధించేలా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడంతోపాటు ,హోంవర్క్ ఇచ్చినప్పుడు తల్లి దండ్రులకు తెలియజేయాలని, అప్పటికీ విద్యార్థిలో పురోగతి రాకుంటే మరో పద్ధతిలో పాఠాలు బోధించాలన్నారు. 2 నుండి 5,5 నుండి 9 తరగతి చదివే విద్యార్థులకు దసరా పండుగ తర్వాత నవంబర్ 1లోగా ఈ 70 శాతం లక్ష్యాలు సాధించేలా దృష్టి సారించాలన్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల కాలంలో పాఠశాలలు, హాస్టల్లలో డ్రగ్స్ బారిన పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని పాఠశాలలకు 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పాన్ షాపులు, కిరాణా షాపులు, వైన్ షాప్ లు లేకుండా చూడాలని, ఎక్కడైనా ఉంటే వెంటనే స్థానిక తహసిల్దార్, పోలీసు అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు. ఇలాంటి వాటిపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, దసరా సెలవుల తర్వాత జిల్లా నుండి ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని చెప్పారు .అన్ని పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ కనెక్షన్, లైట్లు, ఫ్యాన్లు నూటికి నూరు శాతం ఉండాలని, ఎక్కడైనా వీటి కొరత ఉన్నట్లయితే జాబితా ఇవ్వాలని, ఈ విషయంలో పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, టి ఇ ఐ డబ్ల్యూ సి శాఖల అధికారుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఎల్ నినో పరిస్థితుల దృష్ట్యా నవంబర్ ,డిసెంబర్ లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున, గతంలో తాగునీటికి సమస్యలు వచ్చిన పాఠశాలల విషయాన్ని స్థానిక ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని, అలాంటి పాఠశాలలను గుర్తించి ముందే తెలియజేస్తే ప్రత్యామ్నాయ మార్గాలు ఏర్పాటు చేస్తామని, పాఠశాల పారిశుధ్య సిబ్బందికి వేతన బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, రాబోయే నాలుగో నెలలు వారితో మిషన్ భగీరథ నీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలకు వినియోగించుకోవాలన్నారు.
తాగునీటి విషయమై మే 2027 చివరి వరకు ప్రతి 15 రోజులకు ఒకసారి హాస్టల్లు, పాఠశాలల హెడ్మాస్టర్ లతో సమీక్ష నిర్వహించి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పాఠశాలల మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఎక్కడైనా ప్రహరీ లేకుంటే వివిజి రాంజీ కింద ప్రహరీ లను నిర్మించుకోవాలని, ఇందుకు ప్రహరీలు లేని పాఠశాలల జాబితా ఇవ్వాలని, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల సివిల్ పనులు, డ్రాప్ బాక్స్, తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. శిక్షణ సహాయ కలెక్టర్ ఎన్. శ్రీకాంత్ రెడ్డి ,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు, ఎంఈఓ లు, ఆర్ సి ఓ లు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.


ఆరోగ్య రంగానికి వెన్నెముకగా నిలిచిన వారికి అండగా



మహబూబాబాద్, ప్రజా స్ఫూర్తి: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు చేపట్టిన దీక్ష శిబిరానికి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ప్రజారోగ్యానికి ఎన్ హెచ్ ఎం వైద్యులే వెన్నెముక అని, ఏళ్లుగా కనీస భద్రత లేకుండా రాత్రింబవళ్లు ప్రాణాలొడ్డి సేవలందిస్తున్న వారిని ప్రభుత్వం విస్మరించడం తగదని అన్నారు,ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో వారి పాత్ర అమూల్యమైనదని,వైద్యులు ఆందోళనల మధ్య కాకుండా ప్రశాంతంగా సేవలందించే వాతావరణం కల్పించాలని, వారి న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి, రెగ్యులరైజేషన్ పై స్పష్టమైన విధానం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మార్నేని వెంకన్న, జెర్రిపోతుల వెంకన్న గౌడ్, రఘు, ఎడ్ల వేణు, నాగేశ్వరరావు, లింగన్న, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి కృషి చేయాలి..

*** ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



ప్రజాస్ఫూర్తి : ఆలేరు : ఆలేరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులతో చర్చించారు. ఎన్నికల నిర్వహణ, పట్టభద్రుల ఓటర్లను సమన్వయం చేసుకోవడం, ఓటరు జాబితాలో పేర్లను పరిశీలించడం, అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పట్టభద్రులను కలిసి ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తరఫున ఎన్నికల ప్రచార కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని సమావేశంలో ప్రస్తావించారు.పట్టభద్రుల సమస్యలు, వారి ఆకాంక్షలు, విద్యావంతుల అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ శ్రేణులు చురుకైన పాత్ర పోషించాలని నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, పట్టభద్రుల భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా పనిచేయాలని చర్చించారు.ఈ కార్యక్రమంలో పట్టభద్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ స్వర్ణ దుర్గమ్మ వారి మండపంలో దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలు



ప్రజాస్ఫూర్తి, కొత్తగూడెం:చుంచుపల్లి మండలంలో గల రుద్రంపూర్ ఆటో డ్రైవర్స్ ,ఓనర్స్ ఆధ్వర్యంలో కొలువుదీరిన శ్రీ స్వర్ణ దుర్గమ్మ వారి మండపంలో దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. గత 27 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలను ఆటో కార్మికులు, యజమానులు ఐక్యతతో, సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.భక్తుల విశేష సహకారంతో గత సంవత్సరం నుంచి ప్రారంభించిన 'నిత్య అన్నదాన సంతర్పణ' కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, రుద్రంపూర్ సర్పంచ్ కేసీ ముఖ్య అతిథులుగా హాజరై వీరి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు, ఓనర్లు సంఘటితమై 27 ఏళ్లుగా అమ్మవారి సేవలో నిమగ్నమవడం, సేవా దృక్పథంతో నిత్య అన్నదానం చేపట్టడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. తోటివారి ఆకలి తీర్చడమే నిజమైన దైవారాధన అని, ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహదాత పెరుమాళ్ళ కుమార్, కమిటీ సభ్యులు బడే రమేష్, నాంపల్లి రమేష్, కన్ని ధనరాజు, పాపారావు, సంకేల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ భూమిలో గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

వలిగొండ, ప్రజాస్ఫూర్తి :వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేర్పిపల్లి గ్రామ శివారులో బండారి జంగయ్యకు చెందిన వ్యవసాయ భూమిలో బుధవారం ఉదయం సుమారు 10:00 గంటల సమయంలో ఒక వృద్ధుడి మృతదేహం ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందిందని స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా నిర్వహించినవిచారణలో, పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన దుబ్బ పెంటయ్య (70) అనే వృద్ధుడు ఈనెల 10న ఉదయం సుమారు 03:00 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో అతని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు వలిగొండ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది ఆలస్యంగా వెలుగులోకి రావడంతోసంఘటనా స్థలానికి చేరుకున్న మృతుడి చిన్న కుమారుడు దుబ్బ భాస్కర్, మృతదేహాన్ని తన తండ్రి దుబ్బ పెంటయ్యగా గుర్తించాడు.

మహా చండీ అవతారంలో ఉప్పలమ్మ అమ్మవారు..

భక్తులకు దివ్యదర్శనం



జనగామ, ప్రజాస్ఫూర్తి : పట్టణంలోని ఉప్పలమ్మ సహిత ఆంజనేయస్వామి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్స వాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగు తున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగం గా బుధవారం అమ్మవారు మహా చండీ అలంకారంలో భక్తులకు దివ్యదర్శనమి చ్చారు. పూజారి వారణాసి పవన్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజ లు, అర్చనలు నిర్వహించారు. మహా చండీ అవతారంలో అమ్మవారిని దర్శిం చుకునేందుకు భక్తులు ఆలయానికి త రలివచ్చి భక్తితో పూజలు చేశారు. నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయం లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉం డాలని భక్తులు ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రతి రోజూ అమ్మవారికి వివిధ అలంకరణ లు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ట్లు ఆలయ వర్గాలు తెలిపాయి.

చౌక ధరల దుకాణాల ద్వారా పేదలకు సరుకులు అందించాలి

: ఐద్వా



జనగామ, ప్రజాస్ఫూర్తి : పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియం త్రించి, చౌక ధరల దుకాణాల ద్వారా బి య్యంతో పాటు 14 రకాల నిత్యావసర సరుకులను పేద, మధ్యతరగతి ప్రజల కు అందించాలని అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు ఇరి అహల్య, కార్యదర్శి ఎండీ షబానా డిమాండ్ చేశారు. బుధ వారం జిల్లా పౌరసరఫరాల అధికారి సు రేష్ రెడ్డికి ఈ మేరకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు, వ్యవసా య కూలీలు, అసంఘటిత రంగ కార్మి కులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సంపాదనలో అధిక భాగం ఆహార ప దార్థాలు, నిత్యావసర సరుకుల కొనుగో లుకే ఖర్చవుతోందని, ముఖ్యంగా కు టుంబ నిర్వహణ బాధ్యతలు మోస్తు న్న మహిళలు ఇంటి ఖర్చులను సర్దు బాటు చేసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పేదలకు ఆహార భద్రత కల్పించడం ప్రభుత్వ బా ధ్యతని, ప్రజా పంపిణీ వ్యవస్థను బలో పేతం చేసి రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముసిపట్ల జయ, సుంచు శ్రీలత తదిత రులు పాల్గొన్నారు.

శాకంబరీ ఆలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : పట్టణంలోని భుక్తాపూర్ కాలనీలోని ప్రముఖ పురాతన శాకంబరీ ఆలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఈ పూజా కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వేనుగంటి ప్రకాష్, సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి, ప్రముఖులు ప్రవీణ్ చతుర్వేది, మాజీ కౌన్సిలర్ గోనెల చిన్నస్వామి, ఎన్నవార్ కృష్ణ, మాధస్తు సంతోష్, అనిల్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాను 'సురక్షిత్'లో నిలపాలి జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా, ప్రజాస్ఫూర్తి : జిల్లాలోని హెచ్ఐవీ బాధితులందరికీ అవసరమైన ఉచిత మందులు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (నాకో) డైరెక్టర్ జనరల్ డా. రాకేష్ గుప్తా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వైద్య, సంబంధిత అధికారులతో కలిసి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిస్ ఇండికేటర్ విభాగంలో ఆదిలాబాద్ జిల్లాను 'సురక్షిత్' జాబితాలో నిలపాలని అన్నారు. ఈ సందర్భంగా రక్త నిధి కేంద్రాల ద్వారా స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు నిర్వహించి,తగినంత రక్తం నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం పనితీరుపై ఈనెల 27న ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.సాధన, అదనపు వైద్యాధికారి డా.ఈశ్వర్ రాజ్, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ నాగరాజు, ఏఆర్‌టీ డాక్టర్ పద్మిని, అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి సహకరించాలి

: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రజాస్ఫూర్తి,షాద్నగర్:కొందుర్గ్ మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్, మహిళా సంఘ భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొని భవనాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. పర్వతాపూర్ గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని తెలిపారు. గ్రామానికి ఇప్పటివరకు 37 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడంతో పాటు, సుమారు రూ.40 లక్షల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ, పైప్‌లైన్ పనులకు



నిధులు కేటాయించామని వెల్లడించారు.అలాగే గ్రామంలో 107 వీధి దీపాలను మంజూరు చేసి ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు. గ్రామంలో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాల్, మహిళా సంఘ భవనాలు ఆయా వర్గాల ప్రజలకు ఉపయోగపడతాయని, సామాజిక కార్యక్రమాలకు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. పర్యటనలో భాగంగా గ్రామంలో ప్రతిష్ఠించిన శ్రీ దుర్గామాత అమ్మవారిని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సూచన కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ అనిత జితేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదిక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, సర్పంచులు ఆంజనేయులు, అమర్నాథ్ రెడ్డి, నర్సింహులు, జంగయ్య, రాజ్ కుమార్, శ్రీకాంత్, మాజీ ఎంపీటీసీ అంజిరెడ్డి, మల్లేష్‌గౌడ్, పర్వతాపూర్ గ్రామ సర్పంచ్ అశోక్, పీఏసీఎస్ డైరెక్టర్ రత్నమ్మ రాములు, మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు రాకేష్, వార్డు సభ్యులు సరిత నర్సింహులు, పద్మమ్మ మల్లేష్, సునీత అశోక్, డబ్బు నర్సింహులు, నాయకులు శ్యాంసుందర్, జంగయ్య, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బీఎం డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్:షాద్నగర్ పట్టణంలోని శ్రీ బీఎం డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకుని కళాశాల ఆవరణలో వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, సంప్రదాయ ఉత్సాహంతో కళాశాల ప్రాంగణం సందడిగా మారింది. తెలంగాణ ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రత్యేకతను విద్యార్థులు ఈ వేడుకల ద్వారా చాటిచెప్పారు. పూల పండుగ విశిష్టతను, మన సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు పరిచయం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలకమని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థులు సంప్రదాయ పద్ధతిలో వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలు విద్యార్థుల్లో సాంస్కృతిక అవగాహనను పెంపొందించడంతోపాటు ఐక్యత, సోదరభావాన్ని చాటిచెప్పాయి.కళాశాల ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొనడంతో బతుకమ్మ సంబరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

రామన్నగూడెంలో భూ రీ సర్వేను 10 రోజుల్లో పూర్తి చేయాలి

– యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

– జిల్లా కలెక్టర్ అంకిత్

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: జిల్లాలోని అశ్వారావుపేట మండలం రామన్నగూడెంలో భూ రీ సర్వేను 10 రోజుల్లో పూర్తి చేయాలని, అశ్వారావుపేటలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ అశ్వారావుపేట మండలం రామన్న గూడెం రెవెన్యూ పరిధిలో భూ రీ సర్వే పనులను, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా పనుల పురోగతిని సమీక్షించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వే నంబర్లు, గ్రామ



సరిహద్దులు, రెవెన్యూ భూములు, అటవీ భూములకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సుమారు 600 ఎకరాల విస్తీర్ణంలో భూ రీ సర్వే పనులు కొనసాగుతున్నాయని, సుమారు 8 కిలోమీటర్ల పరిధిలో గ్రామ సరిహద్దులను నిర్ధారించే ప్రక్రియ చేపడుతున్నామని సర్వేయర్లు వివరించారు. గత వారం గ్రామసభ నిర్వహించి గ్రామ సరిహద్దుల నిర్ధారణకు సంబంధించిన పనులు ప్రారంభించినట్లు తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ ప్రణాళిక, పనుల పురోగతి, విద్యార్థులకు కల్పించనున్న వసతులు, నిర్మాణ పనులు పూర్తి చేసే గడువుపై ఇంజినీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో తహసీల్దార్ బి.కిషోర్, రెవెన్యూ, సర్వే, అటవీ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసుల పరిష్కారంపై ఎస్పీ డా. జానకి షర్మిల కీలక ఆదేశాలు

ప్రజాస్ఫూర్తి,భైంసా:నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నేర సమీక్ష చేపట్టారు. పెండింగ్ కేసుల పరిష్కారం, ఈపెట్టీ కేసుల డిస్పోజల్, దసరా బందోబస్తు, దుర్గామాత నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి కీలక సూచనలు చేశారు.60, 90 రోజుల గడువుతో దర్యాప్తులో ఉన్న కేసులను నిర్దేశిత సమయంలోగా నాణ్యమైన దర్యాప్తుతో పూర్తి చేయాలని, కేసుల పరిష్కారంలో జాప్యం లేకుండా చూడాలని ఎస్పీ ఆదేశించారు.ఈపెట్టీ కేసులను త్వరితగతిన పరిష్కరించి,



పెండింగ్ లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

*** దుర్గామాత, దసరా బందోబస్తు ఏర్పాట్లు**

దసరా పండుగతో పాటు దుర్గామాత ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా చేపట్టాల్సిన బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. నిమజ్జన మార్గాలు, చెరువులు, వాగుల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏస్ బి ఇన్స్పెక్టర్ మల్లేష్, డీసీఆర్ ఆర్ బీ ఐటికోర్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక

*** సైబరాబాద్ సీపీ డా.యం. రమేష్**

సైబరాబాద్, ప్రజాస్ఫూర్తి:ప్రకృతికి, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిలయమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా . యం. రమేష్ పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే బతుకమ్మకు తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో సీపీ రమేష్ పోలీసు సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. రంగురంగుల పూలతో



అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటలాడుతూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని, మహిళల ఐక్యతను చాటిచెప్పే బతుకమ్మ పండుగ తరతరాలుగా వస్తున్న మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్ డీసీపీ పుష్ప, కూకట్ పల్లి డీసీపీ రితిరాజ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిణి రెడ్డి, షీ టీమ్స్ డీసీపీ సృజన, హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏవో జ్యోతిర్మయి మరియు పోలీసు అధికారులు, కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధి, పారదర్శక పాలనే ధ్యేయం

: కలెక్టర్ కె. హరిత



ఆసిఫాబాద్ జిల్లా, ప్రజా స్ఫూర్తి : రైతులు వ్యవసాయంతో పాటు పెరటి కోళ్ల పెంపకం, పర్మీ కంపోస్ట్ తయారీ వంటి ప్రత్యామ్నాయ జీవనోపాధుల ద్వారా అదనపు ఆదాయం పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, అలాగే అంగన్‌వాడీ పోస్టుల భర్తీ ప్రక్రియను అధికారులు పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. బుధవారం కౌటాల మండలంలో విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జీవనోపాధుల కార్యక్రమంలో రైతులతో ముఖాముఖి పాల్గొని వారి అనుభవాలు, సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకునేలా అధికారులు ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణితో కలిసి ఐసీడీఎస్ సీడీపీఓలు, సూపర్‌వైజర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఐసీడీఎస్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టుల భర్తీకి సమర్పించిన దరఖాస్తుదారుల విద్యార్హతలు, వయసు, స్థానికతతో పాటు ప్రత్యేక ధ్రువపత్రాలను క్షేత్రస్థాయిలో నిశితంగా పరిశీలించి సమగ్ర నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. ఈ వేర్వేరు కార్యక్రమాలలో నీతి ఆయోగ్ జిల్లా సమన్వయకర్త డా. బాలరాజు రాజారాం, ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రతాప్, కౌశిక్, వినయ్, సాయి లిఖిత, ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

నస్తీపూర్‌లో వైభవంగా మహా చండీ హోమం


*** భక్తి శ్రద్ధలతో పూజలు.. భారీగా తరలివచ్చిన భక్తులు**



హత్నూర, ప్రజాస్ఫూర్తి: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ గ్రామంలో జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహా చండీ హోమం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగించారు. ఈ సందర్భంగా నాలుగవ రోజు మహా చండీ అవతారంలో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యూత్ అసోసియేషన్ సభ్యులు, భవానీలు కలిసి మహా చండీ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వేద పండితులు, గ్రామ ప్రజలు, భక్తులు భారీ సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. భక్తులతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మామిడిపల్లి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. జై భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

సంక్షేమ హాస్టల్స్ లో పెండింగ్ పనులను పూర్తి చేయాలి

*** స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:బుధవారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో సంక్షేమ అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,జిల్లా విద్య శాఖ అధికారి భిక్షపతి తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్స్ లో ,పాఠశాలలల్లో జరుగుతున్న పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ, మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు పరిశుభ్రమైన, సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్దిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి, సంక్షేమ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

MOVIE TIME



నయనతార రాజకీయాల్లోకి వస్తారా..

ప్రచారం పై భర్త విఘ్నేష్ శివన్ ఏమన్నారంటే!

తమిళనాడు రాజకీయాల్లో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం పార్టీ చుట్టూ చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో.. సినీ తారలు నయనతార, త్రిష రాజకీయాల్లోకి వస్తారంటూ ప్రచారం మొదలైంది. ముఖ్యంగా 2031 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నాటికి నయనతార ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెడతారనే ఊహాగానాలు వినిపించాయి. అయితే ఈ వార్తలపై నయనతార భర్త, దర్శకుడు విఘ్నేష్ శివన్ స్పందించారు. ప్రస్తుతం తమ దృష్టి పిల్లల పెంపకం, కుటుంబ బాధ్యతలు, వృత్తిపరమైన పనులపైనే ఉందని ఆయన పేర్కొన్నట్లు కథనాలు వెల్లడిస్తున్నాయి. కుటుంబంతో సమయం గడపడం, తమ పనులను సమర్థవంతంగా నిర్వహించడం తమకు సంతృప్తినిస్తోందనే అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేసారు. ఈ కామెంట్స్ నేపథ్యంలో నయనతార రాజకీయ ప్రవేశంపై జరుగుతున్న ప్రచారానికి ప్రస్తుతానికి ఎలాంటి స్పష్టమైన ఆధారం కనిపించడం లేదు. అయితే, ఆమె రాజకీయాల్లోకి వస్తారా లేదా అనే అంశంపై నయనతార నుంచి అధికారిక ప్రకటన వెలువడితేనే పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కాగా, తమిళనాడులో సినీ రంగం, రాజకీయాలకు మధ్య సుదీర్ఘ అనుబంధం ఉంది. గతంలో ఎంజీఆర్, జయలలిత వంటి సినీ ప్రముఖులు రాజకీయాల్లో కీలక పాత్ర పోషించి ముఖ్యమంత్రులుగా పనిచేశారు. ఈ నేపథ్యంలో నటుడు విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించడం, ఆయన పార్టీ కార్యకలాపాలు సినీ అభిమానుల్లోనే కాకుండా రాజకీయ వర్గాల్లోనూ ఆసక్తిని పెంచాయి.ఈ పరిణామాల నేపథ్యంలో నయనతార,త్రిష వంటి అగ్ర కథానాయికలు కూడా రాజకీయాల్లోకి వస్తారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే, ప్రచారం ఒక్కటే రాజకీయ ప్రవేశానికి ఆధారం కాదని, సంబంధిత వ్యక్తుల అధికారిక ప్రకటనల కోసం వేచి చూడాల్సి ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. రాజకీయ ప్రవేశంపై ప్రచారం కొనసాగుతున్నప్పటికీ నయనతార ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉన్నారు. విభిన్న పాత్రలను ఎంచుకుంటూ దక్షిణాది చిత్ర పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును కొనసాగిస్తున్నారు. ఆమె నటిస్తున్న పలు చిత్రాలపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. నయనతార ప్రధాన పాత్రలో నటిస్తున్న భక్తిరస ఫాంటసీ చిత్రం 'మూకుత్తి అమ్మన్ 2'లో ఆమె అమ్మవారి పాత్రలో కనిపించనున్నారు. సుందర్ సి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో అంచనాలు ఉన్నాయి.ఇవే కాకుండా 'డియర్ స్టూడెంట్స్', పీరియడ్ యాక్షన్ డ్రామా 'రక్కాయి', 'మన్నంగట్టి సిన్స్ 1960' వంటి చిత్రాలతో అలరించేందుకు సిద్ధమైంది.



గత రెండేళ్లుగా వరుస యాక్షన్ సినిమాలతో సందడి చేస్తూ వచ్చారు హీరో నాని. దసరా, హిట్ 3, ది ప్యారడైజ్.. ఇలా మాస్ యాక్షన్ మోడ్‌లో ఆయన చేసిన సినిమాలన్నీ భారీ విజయాలను అందుకున్నాయి. ప్రస్తుతం సుజీత్ దర్శకత్వంలో నటిస్తున్న 'బ్లడీ రోమియో' సినిమాలో కూడా కొంతమేర యాక్షన్ ఉంటుందని తెలుస్తున్నది. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత నుంచి కథల ఎంపిక విషయంలో నాని పంథా మార్చనున్నారట. యాక్షన్ కథలను పక్కనపెట్టి, మనసుల్ని మెలిపెట్టే భావోద్వేగపూరితమైన కథాంశాలపై ఆయన దృష్టిసారించనున్నట్లు అంతరంగిక వర్గాల భోగట్ట. ఈ క్రమంలోనే మధురమైన జ్ఞాపకాలను, చెప్పుకోలేని భావాలను తెరపై అద్భుతంగా ఆవిష్కరించే తమిళ దర్శకుడు ప్రేమ్ కుమార్ దర్శకత్వంలో ఆయన ఓ ఎమోషనల్ ప్రేమకథలో నటించనున్నట్లు విశ్వసనీయ సమాచారం. 96, సత్యం సుందరం చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా చేరువయ్యారు డైరెక్టర్ ప్రేమ్ కుమార్. త్వరలో ఆయన నానితో చేయబోతున్న సినిమా కూడా భావోద్వేగాల మేళవింపుగా ఉంటుందని సమాచారం. ఈ ఎమోషనల్ లవ్‌స్టోరీలో కథానాయిక పాత్ర కీలకమని టాక్. అందుకే ఆ పాత్ర కోసం చాలామంది కథానాయికలను పరిశీలించిన చిత్రబృందం చివరకు రుక్మిణి వసంత్‌ను ఖరారు చేసినట్లు తెలిసింది. ఓ ప్రముఖ నిర్మాణసంస్థ నిర్మించనున్న ఈ సినిమాకు సంబంధించిన అధికార ప్రకటన రావాల్సివుంది.



ఐరా కళ్లతో 'ఇరుముడి'

మాస్ మహారాజ రవితేజ నటించిన ఇరుముడి సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. నస్సెన్స్ క్రైమ్ థ్రిల్లర్ స్టోరీకి అయ్యప్ప స్వామి నేపథ్యాన్ని జోడించి శివ నిర్వాణ ఈ సినిమాను తెరకెక్కించాడు. ఆగస్టు 21న థియేటర్లలో రిలీజైన ఇరుముడి సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద 200 కోట్ల మేర కలెక్షన్లు సాధించింది. ముఖ్యంగా రవితేజ కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గా ఇరుముడి నిలిచింది. కాగా ఈ సినిమాలో రవితేజ నరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ గా నటించింది. అలాగే రవితేజ కూతురి పాత్రలో బేబీ నక్షత్ర అద్భుతంగా నటించింది. సినిమాలో రవితేజ, నక్షత్ర మధ్య వచ్చే సన్నివేశాలు ఆడియెన్స్ ను బాగా ఆకట్టుకున్నాయి. కాగా ఇదే ఇరుముడి సినిమాలో మరో అమ్మాయి కూడా అందరి దృష్టిని ఆకట్టుకుంటుంది. గురు స్వామి సాయి కుమార్ కూతురు గాయత్రి పాత్రలో నటించిన అమ్మాయి తన క్యూట్ లుక్స్, యాక్టింగ్ తో అందరి ప్రశంసలు అందుకుంది. ఇరుముడి సినిమా తర్వాత ఈ అమ్మాయి క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. ఈ అమ్మాయి అసలు పేరు సామ్. గతంలో చాలా సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది. అయితే పెద్దగా గుర్తింపు తెచ్చుకోలేక పోయింది. సుహాస్ హీరోగా నటించిన ప్రసన్న వదనం, బాలకృష్ణ నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ డాకు మహారాజ్ సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసింది సామ్. ఇక మ్యాడ్ స్క్వేర్ సినిమాలోనూ మెరిసింది సామ్. అయితే ఇరుముడి సినిమాతో ఈ అమ్మడికి మంచి గుర్తింపు వచ్చింది. సోషల్ మీడియాలోనూ ఈ అమ్మాయికి ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే సామ్ తాజాగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. ఈ ఫొటోల్లో లంగా ఓణీలో చాలా ట్రెడిషనల్ గా క్యూట్ లుక్స్ లో కనిపించింది సామ్. వీటిని చూసిన నెటిజన్లు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. 'సో క్యూట్, బ్యూటిఫుల్' అంటూ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు.

పెళ్లి తర్వాత శోభిత ధూళిపాళ బోల్డ్ ఫోటోషూట్.. షాక్‌లో అక్కినేని అభిమానులు



తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన కథానాయిక శోభిత ధూళిపాళ మరోసారి తన తాజా ఫోటోషూట్‌తో వార్తల్లో నిలిచారు. బాలీవుడ్ సినిమాలు, వెబ్ సిరీస్‌లతో గుర్తింపు తెచ్చుకున్న ఈ తెలుగమ్మాయి.. ఇప్పుడు అక్కినేని నాగచైతన్య భార్యగా కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నారు. తాజాగా అంతర్జాతీయ మ్యాగజైన్ కోసం ఆమె చేసిన గ్లామరస్ ఫోటోషూట్ సామాజిక మాధ్యమాల్లో చర్చకు దారితీసింది. అంతర్జాతీయ మ్యాగజైన్ 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' కోసం శోభిత ధూళిపాళ ప్రత్యేక ఫోటోషూట్ చేశారు. ఇందులో ఆమె బికినీతో పాటు దానిపై నెట్ తరహా దుస్తులను ధరించి కనిపించారు. ఈ ఫోటోలు బయటకు రావడంతో కొందరు ఆమె స్టైలిష్ లుక్‌ను ప్రశంసిస్తుండగా, మరికొందరు ఇంత బోల్డ్‌గా ఫోటోషూట్ చేయాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. దీంతో ఈ ఫోటోషూట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి శోభిత గతంలో 'మేడ్ ఇన్ హెవెన్', 'ది నైట్ మేనేజర్' వంటి వెబ్ సిరీస్‌లలో నటించారు. ఆయా కథలు, పాత్రలకు అనుగుణంగా ఆమె చేసిన కొన్ని బోల్డ్ సన్నివేశాలు అప్పట్లో చర్చనీయాంశమయ్యాయి. నాగచైతన్యతో వివాహం జరిగిన తర్వాత కూడా ఆ సన్నివేశాలు, గతంలో చేసిన ప్రకటనలు సామాజిక మాధ్యమాల్లో మరోసారి వైరల్ అయ్యాయి. తాజా ఫోటోషూట్‌పై కూడా కొందరు విమర్శలు చేస్తుండగా, మరికొందరు ఆమెకు మద్దతుగా స్పందిస్తున్నారు. ఒక నటిగా తనకు నచ్చిన పాత్రల్లో నటించడం, తన వృత్తిలో భాగంగా ఫోటోషూట్‌లు చేయడం వ్యక్తిగత నిర్ణయమని అభిప్రాయపడుతున్నారు. పెళ్లి తర్వాత మహిళల దుస్తులు, వృత్తిపరమైన ఎంపికలపై విమర్శలు చేయడం సరికాదని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో సమంత కూడా తన దుస్తులు, గ్లామరస్ ఫోటోషూట్‌ల విషయంలో ఇలాంటి విమర్శలను ఎదుర్కొన్నారు. ఇప్పుడు శోభిత విషయంలోనూ ఇలాంటి చర్చ జరగడం గమనార్హం. ఇక సినిమాల విషయానికి వస్తే, శోభిత ప్రస్తుతం తమిళ దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కిస్తున్న 'వెట్టువమ్' చిత్రంలో నటిస్తున్నారు. ఈ సినిమాలోని తన పాత్ర కోసం ఎంతో కష్టపడుతున్నానని, చాలాకాలంగా ఇలాంటి పాత్ర కోసం ఎదురుచూస్తున్నానని ఆమె గతంలో పేర్కొన్నట్లు కథనాలు వెల్లడించాయి.

56 షోలతో మొదలై సింగిల్ స్క్రీన్స్ కి పండుగ తెచ్చిన 'ప్రేమనే ఊరిలో'



సినిమాలో దమ్ముంటే.. స్టార్ కాస్టింగ్ గురించి జనాలు పట్టించుకోరు. చిన్న చిత్రమా? పెద్ద చిత్రమా? అన్నది ప్రేక్షకులు చూడటం లేదిప్పుడు. 'ప్రేమనే ఊరిలో' (కన్నడలో 'ప్రేమాద ఊరలి') ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టిస్తోంది. మొదటి రోజు కేవలం 56 షోలు, 12 లక్షల కలెక్షన్లతో మొదలైన ప్రయాణం..

మూడో ఆదివారానికి ఏకంగా 1600 షోలు, సింగిల్ డేలోనే 13 కోట్లు కొల్లగొట్టే రేంజ్‌కి వెళ్లింది. చిన్న సినిమాలకు 10 కోట్లు రావడమే గగనమైన ఈ రోజుల్లో కేవలం 3 వారాల్లో 78 కోట్లు సాధించి బాక్సాఫీస్ హిస్టరీని తిరగరాసింది. థియేటర్ల ముందు కుటుంబాలు బారులు తీరుతున్నాయి. జనాన్ని కంట్రోల్ చేయడానికి పోలీసులే దిగాల్సి వస్తోంది. "మా జీవితకాలంలో ఇలాంటి ఉత్సవం చూడలేదు" అని సింగిల్ స్క్రీన్ ఓనర్లు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రానికి ప్రముఖ సంస్థల నుంచి భారీ ఆఫర్లు వచ్చినప్పటికీ థియేట్రికల్ రన్ కోసం చిత్ర బృందం ఏ డీల్‌నూ అంగీకరించలేదు.

అంతేకాకుండా తాము ఎలాంటి ఓటీటీ ఒప్పందం కూడా కుదుర్చుకోలేదని స్పష్టం చేస్తూ మేకర్స్ అధికారికంగా ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు. అక్టోబర్ 2న తెలుగులో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి అద్భుతమైన సమీక్షలు దక్కాయి. కన్నడ మాతృక తరహాలోనే ఇక్కడ కూడా మౌత్ టాక్‌తోనే లాంగ్ రన్‌లో ఈ చిత్రం సూపర్‌హిట్ దిశగా వెళ్తోంది. ఈరోజుల్లో ఓటీటీ డీల్స్ కోసమే సినిమాలు తీస్తున్నారు. అలాంటిది కేవలం థియేట్రికల్ రన్ కోసం భారీ ఓటీటీ డీల్స్ వదులుకుని 'ప్రేమనే ఊరిలో' టీం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.